R.No.M.3152 Estd. 1930.

# జమీన్ రైతు

సంపుటం 15 సంచిక 49 | శుక్రవారం 8—12—44 నెల్లూరు. | వెల 0—1—0.

# తగవులమారి దొంగలు!

★

## హిట్లర్ కు వారసులెవరు?

హిట్లర్ బ్రతికివున్నాడా? చచ్చాడా? అనే యీమధ్య కొంతకాలంగా పత్రికలలో వివాదం బయలుదేరింది. హిట్లర్ బ్రతికేయున్నాడో, చచ్చాడోగానీ మొత్తానికి యీనాడు జర్మనీ ఏకచక్రాధిపతిగా హిట్లర్ వ్యవహరించటం లేదని మాత్రం గట్టిగా నమ్మబడుచున్నది.

డబ్ల్యు. యన్. ఎలెక
డైలీ హెరాల్డ్ రాజకీయ విలేఖరి.

హిట్లర్ ఈనాడు జర్మనీలో సర్వాధికారి కాడు. అతని అధికారాలను హిమ్లర్, గోబెల్సు, బోర్మన్లు ముగ్గురూ పంచుకున్నారు. హిమ్లర్, గోబెల్సుల పేరులే ప్రపంచానికి తెలియునుగానీ, యీ మూడవ మనిషి 'బోర్మన్' పేరు అంతగా తెలియదు. ఈతడు నాజీపార్టీ యంత్రానికి మకుటంలేని సార్వభౌముడు.

హిమ్లర్ అన్ని సైన్యములమీదను, యుద్ధగమనముమీదను అధికారి. గోబెల్సు విదేశాంగ విధానం, ప్రచారము, కార్మిక సమీకరణ శాఖలమీద అధికారి. ఇక బోర్మన్ పోలీసు, భద్రత శాఖలతోసహా దేశీయ వ్యవహారాలపై శాసనాధికారంగల సర్వాధికారి. హిట్లర్‌పై జూలై 20 తేదిహత్యాప్రయత్నం(బాంబు కుట్ర) జరుగకముందునుంచే, జర్మనీ వ్యవహారాలు హిట్లర్ అధీనంలోనించి తప్పిపోతున్నాయి. కాని తన అధికారమును యితరులకు దెరిగేటు చేయుటకు అప్పట్లోఅవకాశంరాలేదు. హత్యాప్రయత్నం అందుకొకసదవకాశమైంది.

బాంబుభయం యింకా వదలకముందే హిమ్లర్‌ను ప్రజాసైన్య అధినాయకునిగను, సర్వసమీకరణాధికారిగ గోబెల్సును, బోర్మన్‌ను పార్టీ చాన్సెలర్, దేశీయశాఖాధికారిగను నియమించునట్లు ఒత్తిడిచేసి నియామకాలు జరిపించారు.

ఇక గోరింగ్: యుద్ధమంత్రిమండలి అధ్యక్షుడని పేరేగాని, అతనికిఅధికారంలేదు. మిగతావారు అతని ప్రాముఖ్యాన్ని తగ్గించి, నామమాత్రపు అధికారిగ చేసేశారు. ఇక వీరిముగ్గురిలో: రాజ్యపదవి కీచులాట హిమ్లర్, బోర్మన్లదే. గోబెల్సు 'గెల్చే గిత్త నాది' అనేరకమే.

బోర్మన్ మాటలకారిగాడు, కార్యశూరుడు, పార్టీ నిర్మాణయంత్రం అంతా అతని అరచేతిలో వుంది. 1942 నుంచి హిమ్లర్, బోర్మనుమధ్య వింతపొత్తు, వారిద్దరు ఆగర్భశత్రువులని కొందరంటారు. ఇద్దరు దొంగలే అని మరికొందరంటారు. ఇరువురి మధ్య వైరుధ్యంవున్నా అధికారాపహరణంలో యిరువురూ భాగస్వాములైనారినారు.

ఐతే యిద్దరిలో యెవరిది పైచేయి? అనే ప్రశ్న వుంది. హిమ్లర్‌కన్నా బోర్మన్‌కే ఛాన్సులెక్కువగ కన్పిస్తున్నాయి.

రష్యాలో లెనిన్ తర్వాత లెనినంతటివాడు ట్రాట్‌స్కీ అయినా, పార్టీనిర్మాణమంతా చేతులో వుంచుకొన్న కారణాన స్టాలినే లెనిన్‌కు వారసుడయ్యాడు. అట్లే జర్మనీలోగూడ హిమ్లర్ హిట్లరంతవాడైనా, బోర్మనే వారసుడు కావటానికి అవకాశాలున్నాయి.

ఈవాదమును బలపరచు నిదర్శనాలుగూడ లేకపోలేదు. నవంబర్ 15 న ఒక శాసనం చేశారు. దాని ప్రకారం సైన్యంలోవుంటూ, పార్టీనుంచి తొలగించబడిన పార్టీసభ్యుల సభ్యత్వమును పునరుద్ధరించారు. వారంతా మిలిటరీ డిసిప్లిను, పార్టీ డిసిప్లిన్‌లకు కట్టుబడి యుండాలి. దీనివల్ల పార్టీ అధికారం చేతుల్లోవున్న బోర్మన్‌కు మిలిటరీ వ్యవహారంలో జోక్యం కల్పించుకునే అవకాశంగూడ చిక్కిందన్నమాట.

గోబెల్స్‌విషయం ముందే చెప్పాను. గోరింగ్‌ను అనామకుణ్ణిగా చేయటం అతని మొదటి కర్తవ్యం. అదీగాక " పందెం గెల్చేగుర్రం నాది" అంటూ గెల్చినవారిని మంచిచేసుకొని కాలంవెళ్లబోసే నక్కజిత్తులే అతనివి.

గోరింగ్ అనుకూలురగు స్టాక్‌హోం, మాడ్రిడ్, లిస్బన్లలోని రాయబారులను ఆ పదవులనుంచి తొలగించి క్రొత్తవార్ని నియమించారు. ఇదే గోబెల్సుకు పరమసంతోషం.

నెల్లూరు జిల్లా

## ధాన్యం వుత్పత్తిదార్ల సభ

యీనెల 10 తేది 3 గం॥ నెల్లూరు టవున్‌హాలులో

అధ్యక్షులు: శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారు.
ప్రారంభకులు: శ్రీ నన్నపనేని వెంకటసుబ్బయ్యగారు

ఆచార్య రంగాగారు గూడ సభలో వుపన్యసిస్తారు.

అన్నిగ్రామాలనుండి రైతులు విచ్చేయ ప్రార్థన

ఎ. సి. సుబ్బారెడ్డి,
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

## ఆంధ్రరాష్ట్ర జాతీయ రచనామండలి

జాతీయభావ ప్రచూరితులగు రచయితలు, రచయిత్రినులందరినీ ఏకమండలిపేర సమీకరించి, మన జాతీయత, మన జాతీయసంస్కృతి, ప్రగతులను రచనలద్వారా ప్రకటించుచూ, జాతీయ చైతన్యమును ప్రజలలో కల్గించు ప్రణిధానాశయముతో జాతీయ రచనామండలులు ఏలూరు, బందరు, కాకినాడ, గుంటూరు, బెజవాడ, గుడివాడ మున్నగు పట్టణాలలో ఏర్పడినాయి. త్వరలో యితర ప్రాంతాలలోగూడ మండలులు ఏర్పడినమీదట "ఆంధ్రరాష్ట్ర జాతీయ రచనా మండలి" ప్రథమ సమావేశం జరుగును.

## కందుకూరు తా॥ కాంగ్రెస్‌అసెంబ్లీ

కందుకూరుతాలూకా కాంగ్రెస్‌వాదులసభ కందుకూరులో మిట్టపల్లివారి సత్రముదగ్గర తే 9 దీ ఉదయము 11 గంటలకు జరుగును. —కొండయ్య

## కల్లు మానండి.

### నాగిరెడ్డి గూడెంలో కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమం.

నాగిరెడ్డిగూడెం చింతలపూడికి 3 మైళ్ల దూరంలో చింతలపూడి యూనియన్ పంచాయితీబోర్డు 6 వ వార్డుకు చెందినది. అచట 50 కుటుంబములలో 200 మంది జనాభాగం ఒక "లంబాడీ తండా"యున్నది. వీరంతా అనాగరికులు. మొరటువారు. అందరూ వ్యవసాయంచేస్తారు. స్త్రీలు పిల్లలు, పండ్లు వగైరా అమ్ముతారు. అందరకు ఆవులు, మేకలు సమృద్ధిగా యున్నవి. ఒకరిమీద ఆధారపడకుండా జీవించడానికి తగిన ఆర్థికసంపత్తి యున్నది. 20, 30 ఎకరాల రైతులుకూడా యున్నారు. కాని వీరంతా త్రాగుడు, దొంగతనాలకు బాగా అలవాటుపడ్డారు.

యీ లంబాడీలకు నాయకుడు బాయా. నాయకునితో సహా 34 గురకు సి. టి. ఆక్టు సుమారు 20 సం॥నుంచి ఉన్నది. వీరంతా సి. టి. యాక్టులో గాని, దొంగతనాల కేసులలోగాని జైలుకు వెళ్లినవారే. వీరు రాత్రి 8 గం॥ మొ. తెల్లవారు ఝామున 4 గం॥ వరకు ఇల్లువదిలి పోరాదు. గ్రామాంతరము వెళ్లవలసివచ్చిన చింతలపూడి సబ్ యిన్‌స్పెక్టరు హ్యాజరు యిస్తారు.

వీరిలో త్రాగుడు, దొంగతనాలు మాన్పించడానికి, బిడ్డలు కట్టించడానికి ప్రాథమికవిద్య వయోజనవిద్య ప్రవేశపెట్టడానికి శ్రీ గద్దే విష్ణుమూర్తిగారు వగైరా చింతలపూడి కాంగ్రెసువాదులు గత 15 రోజులనుండి లంబాడీలతో చర్చలు జరుపుచున్నారు. లంబాడీలు ఈవిషయంలో చాలా ఉత్సాహంగా యున్నారు.

—మా. వి.

ప॥ గో॥ జిల్లా కాంగ్రెసు అసెంబ్లీవారి సూచన ప్రకారం చింతలపూడి తాలూకా కాంగ్రెసువాదులు తాలూకా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ ఘరిపాటి శ్రీరాములుగారి అధ్యక్షతను నవంబరు 30 తేదిన లింగపాలెం రహదారి బంగళాయందు సమావేశమై 30 మందితో తాలూకాలో నిర్మాణ కార్యక్రమాన్ని జరపడానికి కాంగ్రెసు సమితిని ఏర్పాటుచేసారు. జిల్లా కాంగ్రెసు అసెంబ్లీ అధ్యక్షులు శ్రీ గద్దే విష్ణుమూర్తిగారు నిర్మాణ కార్యక్రమాన్నిగూర్చి విపులముగా నుపన్యసించినమీదట గాంధీజీ ఏకైకనాయకత్వాన్ని అంగీకరిస్తూ, వారు ఉపవాసదీక్ష విరమించుకోవలెనని కోరుచూ తీర్మానించారు. జిల్లా కాంగ్రెసు అసెంబ్లీ సహాయంతో నాగిరెడ్డిగూడెంలో నిర్మాణ కార్యక్రమానికి ప్రత్యేక కృషి సల్పడానికి తీర్మానం చేశారు.

తాలూకా కాంగ్రెసుసమితికి శ్రీ జల్లిపల్లి పుల్లయ్యగారు అధ్యక్షులుగాను, ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లిరెడ్డి వెంకటముత్యాలరావుగారిని, సహాయ కార్యదర్శులుగా శ్రీ నిమ్మగడ్డ రామకోటయ్య, శ్రీ తె. సర్వేశ్వరరావుగార్లు మరి 7 సభ్యులను ఎన్నుకోవడమైనది.

### శ్రీ కొంతి రామమూర్తిగారు

మద్రాసు ప్రభుత్వ అధ్యయుడుగ శ్రీ కొంతి రామమూర్తిగారు 11-వ తేదీన బాధ్యతస్వీకరింతురని తెలియుచున్నది.

# లోకాభిరామాయణం

—చుండి జగన్నాథం.

ఇవుడు మీ రు ఎవరినైనాఅడగండి, పుట్టిన బిడ్డను కదిలించండి, ప్లానింగ్, ప్లానింగ్ అనే ఉచ్చారణేకాని వేరేమాట వినిపించదు. ప్రతి జిల్లాలో కుటీర పరిశ్రమోద్ధరణకై, తదితర ఉప పరిశ్రమల పునరుద్ధరణకై కృషి జరగవలెననిచెప్పి, దానికై ఒక క్రమ విధానాన్ని సూచిస్తూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారొక కరపత్రం వ్రాశారు.

పరిశ్రమలేగాక పరిశ్రమించే వారి కుటుంబాలు నైతం క్రమ విధానానికి లోనుగాకపోతే ఎంతపెద్ద ప్లానింగ్ జరిగినా అందరికీ తిండితిప్పలు దొరకడం దుర్లభమని విశ్వేశ్వరయ్యగారు ఇందులో సూచిస్తున్నారు:

"ఇండియావంటి వెనుకబడివున్న వీదదేశంలో కుటుంబాలు చిన్నవిగానే వుండవలెను. పాశ్చాత్య దేశాలలో జనం తెలివిగల్గినటించి సంసారాలు మట్టసంచేసుకొని ఇద్దరు ముగ్గురు బిడ్డలకంటే ఎక్కువగాకుండా కుటుంబాలను కాపాడుకొనగల్గుతున్నారు. దానివల్ల వారి జీవన ప్రమాణం అధికం కావడానికి వీలవుతున్నది. తమకు, తమ కుటుంబాలకు జీవితావసరములు, తదితర సౌకర్యములు ఒనగూరుటకు అవకాశం అధికంగా లభిస్తున్నది. భారతీయులు కూడా అట్టి మట్టసమైన పద్ధతులను నేర్చుకొని జీవితం గడపవలెను."

ఇదే అభిప్రాయాన్ని 'మీ బిడ్డలను క్రమవిధానం ప్రకారం పుట్టించండి.' అనే శీర్షికగల కరపత్రంలో ఒకసుప్రసిద్ధ ఆరోగ్యనిపుణుడు డాక్టర్ యస్ హెచ్. మరాతే వెలిబుచ్చుతున్నారు: "పేదవారికి జన్మనిగ్రహ విధానం అవసరమని పలుమారు అనేకులు చెప్పడం విన్నాము. పేదవారికేగాక ధనవంతులకు కూడా ఇది అవసరమని నేనంటాను.

"తల్లి ఆరోగ్యం ప్రధానమైనది. దానిని కాపాడేటందుకై ధనికుల కుటుంబాలుకూడా సంసారాలను మితంగా పెంచుతుంటే మంచిది. తనకు ఎందరు బిడ్డలు అవసరమైతే, అందరినిమాత్రమే పొందగలిగేహక్కు తల్లికివున్నది. అంతేకాదు, తనకు కావలసినప్పుడు వారిని పొందగలహక్కుకూడా ఆమెకు వున్నది. ఇంతవరకు మనమందరం గాలికి పుట్టిన బిడ్డలం, మన తలితండ్రులు విధిలేక మనలను కన్నారు. మనమందరం వారికి కావలసినవారమనల్ని ఉద్భవింపజేయలేదు. తినడానికి తిండి చౌకగా కానవలసినంత లభ్యమైనరోజుగనుక మనుష్య క్రమవిధానం ప్రకారం కుటుంబాలుపెంచే ఆలోచన వారికెన్నడూ కలగలేదు. నేడట్లుకాదు. ప్లానింగ్ అనేది స్థిరమైనదశవది. జన్మనిగ్రహంలనే ఆధునిక శాస్త్రాభ్యాసంద్వారా చక్కని క్రమవిధానాను గతమైన కుటుంబాలు పెంపుకాగలవు. రాగల సంతతి మనకంటే హాయిగా వుండగలరు."

మధ్యతరగతి కుటుంబాలలో కొన్ని అంటే కొందరికి పూర్వపు కాశీప్రయాణంతో సమానం అవి మనందరం ఎరిగిన విషయమే. దేనికైనా మతి వుండాలె. ప్రపంచంలో మన అక్క, చెల్లెండ్ల, భార్యల తల్లుల ఆరోగ్యం, మనోవికాసం, సౌఖ్యజీవనం ముఖ్యమని ఎంచే వారందరూ పైని విశదీకృతమైన దావాలను శ్రద్ధతో గమనించి తదుద్యమ వ్యాప్తికై శ్రద్ధతో కృషిచేస్తారని ఆశిస్తున్నాము. రోగాలకు, కరువుకాటకాలకు పుట్టినిల్లయిన భారతదేశమనే మన ఈ నేటి పాడుకొంపలో ఇంతకంటే విరుగుడు వేరే కానరాదు. భవిష్యత్తులో మన దేశం ఎంత సంపన్నమైనా సరే మన సృష్టిచక్రం విధానంగా నడిస్తేగాని సర్వులకీ నాల్గువస్తువులు దొరికేదారి కనబడదు.

## అధికార్ల పంటఅంచనాలో లోపాలున్నాయి.

—///—

మందసాఎస్టేటురైతుమహాసభ తీర్మానాలు.

---

నవంబరు 25 వ మదనాపురం గ్రామ సమీప మామిడితోటలో శ్రీ మార్పు రాజారావుగారి అధ్యక్షతక్రింద మందసాఎస్టేటు రైతుసభ సమావేశమై యీదిగువతీర్మానాలు గావించిరి.

1. ఈసంవత్సరం 1945 పసలీపంటను స్థానిక ప్రభుత్వఉద్యోగులు (సోంపేట డెప్యూటీతహశీల్దారు వారు, రెవెన్యూ ఇన్స్పెక్టరు) కార్డి. కరణాలతోసహా పంట అంచనాల పరిశీలనకు 23-11-44 తేదీ రాత్రి సుమారు 8 గంటలకు మదనాపురము గ్రామమునకు వచ్చి రైతుల విచారించకుండగనే పూర్తిపంట క్రింద నమోదుచేయవలెనని కార్డి కరణాలకు ఉత్తర్వులిచ్చి వెళ్లిపోయిరి. అనామొదలు 8 అణాలకు మించని పంటను పూర్తిపంటక్రింద (ఒకరూపాయి) నమోదుచేయించిన పై ప్రభుత్వోద్యోగుల అక్రమ అంచనాల విధానాన్ని ఈసభవారు తీవ్రంగా నిరసిస్తున్నారు.

ఈ సంవత్సరం సకాలములో సరియైన వర్షము లేనందున, జలాశ్రయ మరామ్మత్తులు అనాదినుంచి లేనందునను, ఆఖరున ఉభాలు చేయవలసి వచ్చినది పైరులు విరిచినవెంటనే కొన్ని ఎండిపోయినవి. ఆ వెంటనే ప్రభుత్వమువారికి, జమీందారువారికి అర్జీమూలంగా తెలియపర్చుకొంటిమి. అందుపై ప్రభుత్వోద్యోగులు తనిఖీచేసియేయున్నారు. కాబట్టి యీ అక్రమ అంచనాలను ప్రభుత్వము తిరిగి పరిశీలించి, వెంటనే సరియైన న్యాయము ఇప్పించగలందులకు ఈసభవారు ఏకగ్రీవంగా కోరుతున్నారు.

2. 14-11-44 తేదిన విజయవాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదార్ల మహాసభలో చేసిన తీర్మానముల నీసభవారు ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నారు.

3. కమ్యూనిస్టు రైతుసంఘాలు యిందుకు వ్యతిరేకప్రచారాన్ని చేస్తూన్నందున వారిచర్యను నిరసిస్తూ తీర్మానింపబడినది —మావిలేటి.

---

### కాకినాడ

శనివారం పట్టణ విద్యార్థికాంగ్రెసు కార్యవర్గము సమావేశమై ప్రస్తుత రాజకీయపరిస్థితులు చర్చించిన తర్వాత దేవదాసు కీర్తిశాలిని, వారుజాతీయవిద్యాస్థంకొనరించిన సేవను అభినందించుచు, వారిపట్ల భారతీయ ప్రభుత్వవైఖరిని ఖండించిరి. బాపూజీని ఉపవాసదీక్ష విరమించుడని అంజలిఘటించి ప్రార్థించిరి. గాంధి-జిన్నా సంప్రదింపులు విఫలమైనందుకు విచారిస్తు, జిన్నా రెండుజాతుల సిద్ధాంతము దేశానర్థమని నమ్ముచున్నారు. వివిధ రాష్ట్రములలో కాంగ్రెసునుండి కమ్యూనిస్టులను, రాయిస్టులను వెడలగొట్టినందుకు ఆమోదముతెలుపుచు వర్కింగుకమిటి సభ్యులను, ఇతర రాజకీయ ఖైదీలను బేషరతుగ తక్షణం వదలిపెట్టవలెనని కోరుచున్నారు. డిటెన్షను విధానము రద్దుగావలెనని, ప్రిన్సిపాల్‌గారు ఈయేడు డిటెన్షను లేకుండ చేయవలెనని కోరుచు తీర్మానించిరి.

### గండిగుంట

కృష్ణాజిల్లా కాంగ్రెసుల సెంట్రల్ ఆధ్వర్యాన నవంబరు 30 వ తేదిన గండిగుంట రంగాపార్కులో జరిగిన బహిరంగసభకు శ్రీ వల్లభనేని వీరభద్రరావు M. A. గారు అధ్యక్షత వహించారు. రంగా పార్కు నుండి పెద్దఊరేగింపు బయలుదేరి గ్రామమంతయూరేగిరి. శ్రీ భూపతి కోటేశ్వరరావు, యమ్. వి. యస్. ప్రసాదరావు, జి. యల్. నరసింహరావు, టి. వి. కృష్ణారావుగార్లు ఉపన్యసించారు. మధ్యాహ్నం స్త్రీల ప్రత్యేక సమావేశం జరిగింది. కమ్యూనిస్టుపార్టీ సభ్యులు నలుగురు సభకు హాజరైరి. ప్లాట్‌ఫారంయెక్కి మాట్లాడుటకు దమ్ములులేక తెల్లమొగాలువేసుకొని సి. ఐ. డి. లలాగ భ్రమకొని పోయారు. —మన్నె శివరావు.

---

### దారువలో ఉచిత భోజనశాల

---

విశాఖజిల్లా కరువు సహాయార్థం నవంబరు 27 తేదిన అసిస్టెంటు లేబరు ఆఫీసరు శ్రీ డి. వెంకటరావుగారు దారువలో ప్రభుత్వంవారి ఉచిత భోజనశాల ప్రారంభోత్సవం జరిపారు. డాక్టరు సుబ్బరాయుడుగారు వైద్యసహాయమునుగూర్చి ప్రసంగించిరి. ఈ భోజనశాలలో 260 మంది చేరారు.

ఇది బర్మా కాందిశీకులచే, కార్యదర్శి పాడి గ్రిహి యాజమాన్యమున నిర్మింపబడినది. భోజనశాల, విశ్రాంతి యిండ్లు, వంటశాల అన్నీ రమ్యంగా నిర్మింపబడ్డాయి. (మా. వి.)

---

## నెల్లూరు డి. ము. కోర్టులో

I. A. 1138/44.

O. S. 788/44.

వాది: నన్నారెడ్డి వెంగారెడ్డి

ప్రతివాదులు: 1. నన్నారెడ్డి పోలమ్మ

2. నన్నారెడ్డి బలరామిరెడ్డి

యీ నెంబరు 1 వ ప్రతివాది, 2 ప్రతివాదిపేర వ్రాయించిఇచ్చిన విక్రయం Void & inraud of creditors అని డిక్లేరు చేయవలసినదిగా వగైరా పరిహారముల కై యీ నెంబరు వాది 1 ప్రతివాదియొక్క అందరి బాకీదార్లతరపున Repre Sentative గా యీదావా చేసినారు. కాబట్టి నోటీసుగాను 9-12-44 తికి వాయిదా వేసివున్నది. యెవరికైనా ఆక్షేపణలున్నయెడల ఆరోజున తెలుపుకొనేది లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

పి ఆదినారాయణమూర్తి బి ఎ బి.ఎల్
వాది ప్లీడరు.

---

## కావలి డి. ము. కోర్టులో

అసలు 140/1944.

వాదులు: చింతకుర్తి గురుస్వామి, బ్రహ్మయ్య కంపెనీవారు.

ప్రతివాదులు: 1. వేగూరు నరసింహులునాయుడు

2. వేగూరు వెంకటసుబ్బానాయుడు

3. వేగూరు సుబ్బానాయుడు వగయిరా

యీ నెంబరున వాదులు ప్రతివాదులమీద భూములు పంపకముకుగాను దావా తెచ్చియున్నారు. 2 3 ప్రతివాదులకు నోటీసులు జారీకానందున పబ్లికేషన నిమిత్తం 10-1-1945 తికి వాయిదా వేయబడియున్నది. వాయిదారోజు పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెల్పుకొనవలసినది. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

కావలి 28-11-44 } యం. వెంకటనారాయణయ్య
వాది ప్లీడరు.

---

## కావలి డి. ము. కోర్టులో

అసలు 104/1941.

వాది: నాగారెడ్డి వెంకటస్వామిరెడ్డి వగైరా ఎదిరి.

ప్రతివాదులు: 2. పొన్నలూరు రమణారెడ్డి

యీ నెంబరు దావామధ్య ఫలసాయములు రు 105-8-9 లకు డిక్రి యిప్పించమని వాదులు పిటీషనుదాఖలు చేసినందున 2 వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం 9-1-45 తేదికి వాయిదా వేయబడివున్నది. 2వ ప్రతివాది ఆదినం హాజరయి ఆక్షేపణలు తెలుపుకొననియెడల యక్స్‌పార్టీగా తీర్మానించబడుననితెలియజేయడమయినది.

కె ఆదినారాయణయ్య
వాదుల వకీలు.

---





నీకు ఇంకను ఉబ్బసమున్నయెడల "శీఘ్రంగా నయమగును" "తప్పక తగ్గించును" అనే మాయ మందుల ప్రకటనలవలన ఏల మోసపోయెదరు?

"శ్వాస-హరి"నే ఉబ్బస నివారణకు డాక్టర్లు నిర్ణయిస్తారు. ఇదికేవలం పైపైలక్షణాలపైనే కాక మూలకారణంపైనే పనిచేసే సక్రమమైన చికిత్స. మొట్టమొదటి మోతాదు తగిలేటప్పటికి, గొంతుకలోని గుఱక, ఊపిరి ఆడకపోవటం మాయమవుతుంది. నీవు నిశ్చలంగా నిద్రిస్తావు: బాగా తిని అరిగించుకుంటావు. క్రమంగాపోయిన ఆరోగ్యం కుదుటబడుతుంది. ఈలోగా నీ ఊపిరితిత్తులకు మంచిబలం కలుగును. ఉబ్బసరోగము నిన్ను పూర్తిగా విడిచిపెట్టిపోవును.

3.6.12 డోసుల సీసాలు, రు 3-0-0, రు. 5-12-0, రు. 10 ల ఖరీదుకు మంచి కెమిస్టులందరివద్ద దొరుకును.

మదాసును స్టాకిస్టులు:—

మెసర్సు: అప్పా & కో, తైనాబజారురోడ్డు.
.. శ్రీ క్రిష్ణన్ బ్రదర్స్, తంబుచెట్టివీధి.
.. అమృత రత్నాకర ఫార్మసి, గోవిందప్పనాయక్‌వీధి.

తయారుచేసేవారు:

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్హాపూర్.



PUROHIT SHWAS-HARI


---

## నెల్లూరు డి. ము. కోర్టులో

So. 481/44.

వాది: కామిరెడ్డి సుబ్బరామపుల్లారెడ్డి

V. S.

ప్రతివాదులు: 1. గంధం వెంకిటిగాడు

2. ఆ. వెంకట్రాముడు మైనరైనందున గార్డియన్ తండ్రి 1 వ ప్రతివాది.

1 వ ప్రతివాది వాదిపేరటికి 14-7-39 తేదిన వ్రాసియిచ్చిన ప్రోనోటు బాకీ రాబట్టు కొనుటకు పై నెంబరున దావా తేబడియున్నది. సదరు దావా విచారణకుగాను 16-12-44 తేదికి వాయిదా వేయబడియున్నది. ప్రతివాదులు ఆదినం కోర్టుకు హాజరుకానియెడల వారి పరోక్షమందు సదరు దావా విమర్శించి తీర్మానించబడును.

ఎ. హనుమంతరావు,
వాది ప్లీడరు.

---


నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన యం. కె. కోరాగారి

దంతములు కట్టు ఆసుపత్రి.



కృత్రిమదంతములు ఒక్కొక్కటిగాగాని, పూర్తిసెట్టుగాగాని కట్టబడును.

పండ్లు కట్టడమేగాదు, దంత - చిగుళ్ళ చికిత్సగూడ చేయబడును. చెడినపండ్లు బాధలేకనే సునాయాసముగా తీసివేయబడును.

డా॥ యం. కె. కోరా, ట్రంకురోడ్డు, నెల్లూరు.



### నోటీసు.

యిస్నోఫలిక్ వంటిత

— — డాక్టర్ సి. వి. యస్. రావు.

(దీర్ఘరోగ చికిత్సానిపుణులు)

రంగనాయకులపేట, 93 గోపురంవీధి, నెల్లూరు

శ్రీ - పురుషుల సమస్త కఠిన, దీర్ఘవ్యాధులను పూర్తిమీద బాగుచేయుచున్నారు.



నమ్మకమయిన నగలవర్తకులు

## గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి అర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.






BOMBAY TABLET MFG. Co
P. O. BOX 2092 BOMBAY.

ఏజంటు కైసెన్సు అవసరంలేదు.

పొట్లం (3 మాత్రలు) ఒకఅణా.

దొరకుచోటు: దాదా స్పోర్ట్సు కంపెనీ,

ట్రంకురోడ్డు — నెల్లూరు.



లివర్ & స్ప్లీనువ్యాధులను

గ్యారంటీగా నయముచేసే,

డా॥ జగన్నాథశతపథి & సన్సు నౌపడా వారి

టెక్కలి మందులు

వాడుడు వివరములకు

డా॥ శతపథి గవర్నర్‌పేట, అరండేలుసత్రంఎదురుగా బెజవాడ.



1. సిద్ధమకరధ్వజ మాత్రలు:— బలహీనత, క్షయ మొ॥ వానికి 40 మా. రు. 15-0-0

2. వసంతకుసుమాకరం మాత్రలు:— మధుమేహము, అతిమూత్రము మొ॥ వానికి 60 మా. రూ. 15-0-0.

3. ఆనందసుధ:— సమస్తవ్యాధులకు 8 ఔ॥ రు. 3-0-0.

4. పూర్ణచంద్రోదయం మాత్రలు:— బలహీనతకు వీర్యవృద్ధికి 40 మా రు 10-0-0.

5. స్త్రీసుధ:—స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా. రు. 4-0-0.

6. ఆరోగ్యసుధ:— సమస్తమేహవ్యాధులకు 60 మా. రు. 4-0-0.

మావద్ద యింకను 250 రకముల మందులు మాగ్రంథములను ఎల్లప్పుడును సిద్ధముగ నుండును. డాక్టర్

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు,

రాజమండ్రి. (M.S.M.Ry.)

## నేడు విద్యార్థుల కలవరపరచే బానిస విద్యా విధానంలోని

# * వడపోత విధానం *

—వి. భావనాచారి

డిసెంబరు వచ్చిందనగానే విద్యార్థులలో సంచలనం బయలుదేరుతుంది. ఎక్కడచూచినా విద్యార్థులు రౌద్రముతో, పట్టుదలతో ఉంటారు. విద్యాలయాధికారులు విద్యార్థులను లొంగదీసుకొనుటకు ప్లానులు వేస్తూఉంటారు. దేనికి ఇదంత? ఎందుకీరాద్ధాంతం? డిటెన్షన్ విధానాన్ని నాశనంచేయటానికి. వడపోత విధానానికి స్వస్తి చెప్పటానికి.

### వడపోత

అసలీ విద్యావిధానమే బానిస విద్యావిధానము. మెకాలే మహానుభావుడు ఈ విద్యావిధానాన్ని అమలులో పెట్టాడు. అందులో ఈ వడపోత విధానాన్ని చొప్పించాడు. ఎక్కువమందికనుక ప్యాస్ అయ్యేయడల ఉద్యోగాలుండవని. అందువలన వారు స్వాతంత్ర్యకోసం పాటుబడుతారని ఎక్కువమందిప్యాస్ గాకుండా ఎన్నో అడ్డంకులు పెట్టాడు, అందులో ఇది వకటి. నమ్మినబంట్లు మన విద్యాలయాధికారులు గూడా దానిని అక్షరాలా ఆచరణలోపెట్టుతున్నారు.

కాని విద్యార్థులు ఆ విద్యావిధానాన్ని, ముఖ్యంగా వడపోత విధానాన్ని నాశనంచేయటానికి 6,7 సం॥ రాలుగాపాటుబడుతున్నారు. విద్యార్థులు తమహక్కులసాధించుకొరకై ఎంతకైన సిద్ధమయ్యారు. చాలా చోట్ల జయించాము. చాలామంది విద్యార్థులు విద్యాలయాధికారుల ఆగ్రహానికి గురి అయిన వారు కొంతమంది విద్యార్థులున్నారు. తక్కువ మార్కులు వచ్చినవారిని ఎట్లా పంపించటము? ఇక్కడే మార్కులు తెచ్చుకోలేనివారు పబ్లిక్‌లో మటుకు తెచ్చుకొనగలరా? అంటారు. ఈబానిస విద్యావిధానములో పరీక్షలు ఒక జూదంలాంటివి. ఎవరు గెలుస్తారో చెప్పలేము. విద్యార్థి పరీక్షకుపోతూ వూహించి చదివిన ప్రశ్నలే రావచ్చు. దానివలన ప్యాస్‌కావచ్చు. అయినా సెలెక్షన్సులో మార్కులు రాకపోతే తక్కిన రెండు నెలలలో చదివి ప్యాసుకాగూడదా? పోనీ తప్పుతారు అనుకొంది. డిటెయిన్ అవటముకన్న తప్పటమేమైనా యేదో ఒక కోర్సుకు పోవచ్చును. పరీక్షకు హాజరు అవుతేచాలు తప్పినా పాసయినా:—

1. రేడియో, మెకానిక్ మొ॥ ట్రెయినింగులు చదువవచ్చును.

2. పోయిన సం॥నుంచి సెకండరీ గ్రేడ్ ట్రయినింగులలోగూడా చేర్చుకొనుచున్నారు.

3. ఆడవారు అయితే మామూలుగా కలాశాలలో చదువుకొనవచ్చును.

ఇంతేకాక మరుసటి సంవత్సరము డబ్బు దండుగ పెట్టి స్కూలులో చదువనక్కరలేకయే ప్రైవేటు పరీక్షకు ప్రయివేటుగ హాజరుకావచ్చును.

### పర్సెంటేజి

ఇవన్నియుగాక ముఖ్యమైనది ఒకటుంది. సాధారణముగా సెనేటువారు ప్రతి సంవత్సరము ఇంతకన్న ఎక్కువమందిని (పర్సెంటేజి) ప్యాసుచేయకూడదనే నిర్ణయించుకుంటారు. కనుకనేచూడండి. మన ఆంధ్ర విశ్వవిద్యాలయములో ఎప్పుడు 40% మించిగాని 35% తగ్గిగాని ప్యాసుగాలేదు. మదరాసు విశ్వవిద్యాలయములో 60% తక్కువ ప్యాసవలేదు. ఎందుకీవ్యత్యాసము? మనమువారికంటె తెలివితక్కువవారమా? సరే మనం తెలివితక్కువ వారమే అనుకుందాము. అయితే తోటి రాయలసీమ ఆంధ్రులు మనకన్న ఎక్కువ పర్సంటేజి పాసవుతున్నారే? మన ఆంధ్రుల్లోనే కొంతమంది తెలివితక్కువవారు కొంతమంది తెలివిగలవారూనా? అందులో ఒక భాగమంతా తెలివితక్కువారు రెండవ భాగము తెలివిగలవారునా? ఇవేవి కారణములుగావు. రాయలసీమ మదరాసు విశ్వవిద్యాలయములో ఉండుటయే? దీనివిబట్టి తెలియుటములేదు? వారు నిర్ణయించిన పర్సంటేజి ప్రకారం ప్యాసు చేస్తారని, విద్యార్థుల తెలివితేటలతో పర్సంటేజి అభివృద్ధి పొందదని. కనుక 100 మందిని పరీక్షకు పంపిస్తే 40 మంది కృతార్థులవుతారు. 120 మందిని పంపిస్తే 48 కృతార్థులవుతారు. లెఖ్ఖప్రకారంగా సెనేటువారి రూల్సు ననుసరించి 20 మందిని డిటైన్ చేస్తున్నారంటే అందులో రూఢిగా కృతార్థులయ్యే 8 మందిని తప్పిస్తున్నారన్నమాట. కాబట్టి మనము యెంతమందిని ఎక్కువపంపిస్తే అంత ఎక్కువమంది కృతార్థులవుతుంటారు.

### విచ్ఛిన్న కారులు

కనుక విద్యార్థులపాలిటి శత్రువయిన బానిసవిద్యావిధానంలోని యీ వడపోత పిశాచాన్ని నాశనంచేయాలి. ప్రతిసంవత్సరం మనము విద్యాలయాధికారులతో పోరాడుతున్నాము. కాని మనం ఈ సంవత్సరము విద్యార్థి ఐక్య విచ్ఛిన్నకులగు కమ్యూనిస్టులను గూడా ఎదుర్కొనవలసొస్తుంది. వారు మనదగ్గరకు రావచ్చు. ఐక్యతతో విద్యాలయాధికారులను వేడుకొందామని (పోట్లాడుదామని కాదుసుమా!) అవుతే మనకీ వారికి ఐక్యతమటుకు కుదరదు ఎందుకు అని అడగవచ్చు చాలామంది. మనం మనహక్కులకొరకు సమ్మెలసైనాచేస్తాం, విద్యార్థులను పాఠశాలలోనుండి వెడలకొట్టినా, ఏమిజరిగినా మనము పోరాటాన్ని విరమించము. వారో అసలు సమ్మెలువద్దు, పోరాటాలువద్దు మాపార్టీ తెల్లకాగితాలు సప్లయిచేస్తుంది మహజర్లుపెట్టి విద్యాలయాధికారుల చిత్తుకాగితము బుట్టలకు దాఖలుచేద్దామంటారు. "మేమెక్కడ సమ్మెలకు వ్యతిరేకము, పోరాటములకు ఎక్కడ వ్యతిరేకు

[కొరవ 6-వ పేజీలో]

# శాంతిదూతా! గాంధీ!!

మునిపల్లి కుటుంబరావు

[జాతీయరచనామండలి, బందరు]

"సర్వమంగళనామా" మాదిరి.

సర్వమానవకోటి సంరక్షకా గాంధి
సర్వలోక శాంతిదూతా గాంధి గాంధి
విరికిరక్తము పారద్రోలి గాంధి గాంధి
పోరగా నీ జ్యోతిజూపి గాంధి గాంధి
హిందుముస్లిమను హీనబుద్ధి మాపమాకు
హితవుమార్గము చూపుమయ్యా గాంధి గాంధి
జాతిమతహింస దౌర్జన్యంబులా
జేరనీక మమ్ముబోధ్రోవుమయ్యా గాంధి గాంధి
సేవగ్రామావాసా సర్వరక్షకా
జ్ఞానేశా బహుజనపూజితా మహాత్మాగాంధి॥
తల్లివిదండ్రివి నీవేను గాంధి
చూపించి చేయించు మా గాంధి
తల్లివితండ్రివి నీవేను గాంధి॥

# పాకిస్తాన్ - ప్లెబిసైట్

★ 2

దేశస్వాతంత్ర్యం అనేసంగతి ఈవరకే సిద్ధాంతీకరించబడి, చర్చించబడి, జాతీయ, అంతర్జాతీయ కూటములన్నింటిలో అంగీకారంపొందినది. ఎన్నికల ద్వారా లేక శాసనసభ్యుల ఓట్లద్వారా తదంగీకారం సూచించబడుతుంది. కమ్యూనిస్టులవాదం ఎటువంటిదంటే హోదాఇష్టాఇష్టాలతో లెక్కలేకుండానే, ముస్లింలీగుకోరేటటువంటివిభజనకు అంగీకరించమంటున్నది. ఇకవారు అనుగ్రహించే ప్రజాసామ్యసూత్రం ఒకటే. "విభజనజరిగిన తర్వాత పాకిస్తాన్ రాజ్యాంగం ప్రతినిధిసభ్యుద్వారా పాకిస్తానేతర భారతదేశంవారు సంబంధబాంధవ్యాలు నిర్ణయించుకోవలెను." ఈవిధమైన రాజకీయపు విపర్యాసవాదాన్ని కల్పనచేసి, ప్లెబిసైట్‌సంగతి కడవరకు విస్మరించటమెందుకో? జిన్నానువాస్తవికపరిస్థితినిగుర్తించేటట్లుచేయు ఏదేనో సిద్ధాంతాలుచెప్పి జిన్నాకు వగందారిలో వెళ్లి ఎదురౌతున్నారీ కమ్యూనిస్టులు.

కమ్యూనిస్టుపార్టీ ఈవైఖరిని ఒకందుకు ముఖ్యంగా గమనించవలసివున్నది. ఇది మధ్యతరగతివిద్యాధికులు కూడదమంటూకంకొగా వద్దేగతి. ఎంత ఒకవేళ వారు వర్గ రాహిత్యాన్ని జీర్ణించుకుంటిమని చెప్పినా, మధ్యతరగతి బాధ్యములకు చికిత్స చేయవచ్చేసరికి వారి బండారంబయటపడుతుంది. తలలో పురుగు తొలిచేనరికి ఏదోఒకవాదాన్ని కల్పనచేసి, దానిమూలాన సమస్యలను పరిష్కరించాలని అంటారు. జిన్నా ప్రతిపాదించే రెండుజాతుల సిద్ధాంతాన్ని వీరంగీకరించరుగాని, ప్రజాతంత్రయుక్తవాదములతో తద్విరుద్ధమగు జిన్నాచేష్టలను సమర్థిస్తూవున్నందువల్ల ప్రజాతంత్రపు పునాదులనే వీరు పెకలించివేస్తున్నారు. జాయింట్‌పార్లమెంటరీకమిటీ చర్చల సమయంలో ఒకజాతే వుండినది. ముస్లిం ముఖ్యులు నాటికి పాకిస్తానంటే ఏట్టిదో ఎరగరు. లాహోర్ ముస్లింలీగ్ తీర్మానంతోనే మైనారిటీని

శ్రీ యం. చలపతిరావు.

('నేషనల్ హెరాల్డు' పత్రిక)

జాతిగ భావించటం ఆరంభం అనుకుంటా. ఈ భావనలో ఒకపెద్ద సవాల్ ఇమిడివున్నది. మతమును పురస్కరించుకొని జాతిని నిర్ణయించేయటం యిదే ప్రథమం. రెండుజాతుల సిద్ధాంతాన్ని గనక మనం అంగీకరిస్తే, ప్లెబిసైట్‌వంటి ప్రజాతంత్రపద్ధతులను జిన్నా ఇక సులభంగా వదలివేయగలడు. లేదా బహు సంకుచిత సమస్యంపై ప్రజాభిప్రాయం తెల్పుకోడానికి లేక బహుకొద్ది విస్తీర్ణంగల ప్రాంతాలలో జనవాక్యాన్ని తెల్పుకోడానికి అంగీకరిస్తే అంగీకరించవచ్చును.

జిన్నా కొంచెం గౌరవభావంతో చరిత్రనుగుర్తిస్తే బాగుండును. పాకిస్తాన్ మూలసూత్రాలు రెంటిలో ఒకటి మతం, రెండవది ప్రత్యేకజాతి. ఇవి రెండు చరిత్రలో విప్పంటించిన సమస్యలు.

బ్రిటిష్ సామ్రాజ్యంలోని కెనడా, దక్షిణాఫ్రికా వంటి దేశాలసంగతి లేని అవతలబెట్టినా, యూరప్ దృష్టాంతం నిర్లక్ష్యం చేయదగిందికాదు. అనేక జాతులసమస్య, వ్యయంనిర్ణయసమస్య, ప్లెబిసైట్ పద్ధతి. వీటిని పరిశీలించడానికి గత యుద్ధానంతరం జరిగిన శాంతిపత్రాలు, మైనారిటీ సంధిపత్రాలు బహు బాగా ఉపకరిస్తవి. యుద్ధం జరుగుతూ వుండగానే నేషనాలిటీస్ పర్మనెంటుకమిషన్ ఒక ప్రశ్నావళి తయారుచేసింది. జనాభా, ప్రాంతం, భాష, సారస్వతం, భౌగోళికస్థితి, మిలిటరీ సంరక్షణ, న్యాయశాస్త్రం, జీవనసరళి, అంగనిర్మాణం, సంఘటనాశక్తి, పరస్పర సహకారం. వీటన్నిటివల్లా ప్రత్యేకజాతి లక్షణాలు నిర్ణయించవలెనని సూచించింది. సాధారణపౌరుల హక్కులవలెనే ఇతర జాతుల హక్కులనుబట్టి ఈ జాతులహక్కులు పరిమితమై వుంటవి. ప్రజల యిష్టంలేనిది వారిని ఒకప్రాంతం నుండి మరొకప్రాంతానికి నివాసంకొరకై పంపడంగానీ, మరొకప్రాంతాన్ని ఆ ప్రజలుగల ప్రాంతంతో కల్పడానికిగానీ వల్లపడదు, క్రొత్తగా జయించి సంపాదించినందువల్లనిగానీ, ఇదివరకు జయించి ఆక్రమించుకుని వున్నందువల్లనిగానీ ఏ ప్రాంతీయులు ప్రత్యేకజాతిగా గుర్తించబడరు. ప్రకృతి నిర్ణయమైన సరిహద్దులున్నవనిచెప్పి, ఎవరికీ అధికారం చలాయించడానికి వల్లగాదు. ప్రత్యేకజాతుల ప్రాంతాల సరిహద్దులనిర్ణయం తగుమైనపంచాయితీస్థానంద్వారా సాధ్యంకాకపోతే ప్రజల అభిప్రాయంతెల్పుకునేనిమిత్తం ప్లెబిసైట్ ఏర్పాటుచేయడానికి ఆ పంచాయితీ పూనుకోవలెను. ఈ కార్యక్రమమంతటినీ నెరవేర్పడంలో బహిరంగంగా సమస్యలనుగూర్చి చర్చలు జరుగవి.

(కొరవ 7 వ పేజీలో)

### 'పాదుక'లో పుష్పవల్లి



ఏమా చూపు!?

# 'మాస్కో'లో పంచమాంగదళం

## స్టాలిన్ శిష్యుడు చూస్తూ కూచున్నాడు!

### పార్టీ వ్యతిరేకత ప్రబలిపోతున్నది.

"వారు పంచమాంగదళం, కమ్యూనిస్టుపార్టీకి బద్ధవిరోధులు. వారిని ద్వేషించాలి. ప్రజలు ద్వేషించేట్లు చేయాలి" అని ప్రచారం జరిగిందీ 'మాస్కో'లో. పేరెత్తి పంచమాంగదళం అని చాటి వారిని ప్రజల్వానికి పట్టించినా పాపంలేదని డబ్బా కొట్టాడీ ఆంధ్రమాస్కో అనబడు కాటూరు కామ్రేడ్. రష్యాలోస్టాలిన్‌వలె కాటూరుకుతానొక నియంతఅనుకొని తన గ్రామానికి మాస్కో అని పేరుపెట్టించుకున్నాడు. కాని వారు యెవరినైతే పంచమాంగదళమన్నారో, ఆ పంచమాంగదళంలోని మైనేని రామకోటయ్య, భూపతియున్ను. స్టాలిన్‌బంటు జోషీ శిష్యత్వానికి తిలోదకాలిచ్చిన యన్. వి. యస్. ప్రసాదరావు, ఈడ్పుగంటి శివమూర్తి అక్కడే 27 తేదిబహిరంగసభ జరిపారు. స్టాలిన్ శిష్యుడు చూస్తూ కూచున్నాడేగానీ నోరైనా మెదపలేదు. "ఆంధ్రమాస్కో" రక్తశ్రేణిలో పెద్ద గండికొట్టి, "పంచమాంగదళం" విజయ ప్రవేశం జరిపింది. కృష్ణాజిల్లా కాంగ్రెస్ అసెంబ్లీ ఆధ్వర్యానజరిగిన ఆనాటి ఆసభకు శ్రీ కాటూరు వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

(ఆంధ్రా మాస్కోవాలా)

## గుడివాడతాలూకా కాంగ్రెసుఅసెంబ్లీ

13 తేది సా॥ 3 గం॥లకు గుడివాడలో శ్రీ కేతవరపు నరసింహంగారి ఇంటివద్ద తాలూకా కాంగ్రెసువాదుల సమావేశము జరుగును.

## పెండ్లి కట్నాలు రు 100 లు

రు 50 లు:- నెల్లూరు ప్రధాన న్యాయవాదులు శ్రీ చివుకుల మాలెకొండయ్యగారి ప్రథమ పుత్రుడు చిరంజీవి సత్యనారాయణమూర్తిగారికి, పుదుచ్చేరి శ్రీ రావి యస్. కృష్ణమూర్తి బి. ఏ. బి. ఎల్. గారి తనయ సౌభాగ్యవతి శకుంతలాదేవిగారినిచ్చి వధువు గృహమున 26-11-44 తేదిన జరిపిన వివాహ సందర్భమున వరుని తండ్రి మాలెకొండయ్య పంతులవారు జమీన్‌రైతుకు దయచేయించినది రు 50 లు.

• • •

రు 30 లు:- కనిగిరి తాలూకా తూమాటివారి పల్లె వాస్తవ్యులు శ్రీ తూమాటి వెంకటప్పనాయుడు గారి సోదరుడు, గాంధీచౌదరి బి. ఏ. గారికిని, గుంటూరు అరండెల్ పేట, శ్రీ లంగసాని లింగయ్య గారి పుత్రిక సౌ॥ కమలమ్మగారికిని, 1-12-44 తేది వధువు గృహమున జరిపిన వివాహ సందర్భమున వరుని పక్షమున రు 25 లు, వధువు పక్షమున రు 5 లు మొత్తం రు 30 లు.

• • •

రు 20 లు:- జగదేవిపేట తిక్కవరపు రాబు రెడ్డిగారి సోదరి సౌ॥ సరస్వతమ్మగారిని, మెట్టు శంకరరెడ్డి పుత్రులు రమణారెడ్డిగారికిని, తిక్కవరపు దశరథరామరెడ్డిగారికి, భీమవరపు సుబ్బరామరెడ్డి గారిపుత్రిక సౌ॥ లీలావతమ్మ గారినియిచ్చి 1-12-44 తేదిన వత్తివారి తోటలో జరిపిన వివాహసందర్భమున రాబురెడ్డిగారు రు 10 లును, సుబ్బరామరెడ్డి గారు రు 5 లును, మెట్టు శంకరరెడ్డిగారు రు 5 లును మొత్తం రు 20 లును.

• • •

పై విధముగా శుభ సమయమున విరాళములొసగి సాయపడిన దాతలకెల్లరకు హృదయపూర్వక వందనములు. వధూవరులెల్లరికి భగవంతుడు మంగళాశీర్వాదములిచ్చి రక్షించుగాక.

నెల్లూరు వెంకట్రామానాయుడు.
మేనేజింగ్ ఎడిటర్.

## జమీన్ రైతు
8-12-44

## ధాన్యం ధరలు

"ఆహార పదార్థముల రవాణా వ్యాపారము అంతా ప్రభుత్వం చేతులోవుంటం, ఆహారసమస్య పరిష్కారముకు అత్యంతవసరమని గత రెండు సంవత్సరాల అనుభవము నిరూపించింది" అని భారత ప్రభుత్వ ఆహార శాఖ ప్రత్యేకోద్యోగి సోమర్‌సెట్ బట్లర్ గారిటీవల వెలిబుచ్చారు.

రెండు సంవత్సరాల అనుభవమునుంచి గుణపాఠం గ్రహించిన ప్రభుత్వమును యిందులకు అభినందించవలసిందే.

బట్లరుగారు మరొక్క విషయంగూడ సెలవిచ్చారు. దేశమంతటా ఒకేరకమైన స్థిరమైన ధరలు నిర్ణయించటంకూడా అవసరమన్నారు. అంతవరకు ఆదీమంచిదే.

కాని ఆచరణలో యీ బట్లర్‌గారి ధర్మపన్నా యెట్లు పరిణమించునో ఆలోచించుటకు మొదలుబెడితేగాని దీని లోతుపాతులు తెలియవు.

సర్వాధికార సంయుతమగు ప్రభుత్వమే ఆహార వ్యాపారం జరుపుచూగూడ, ఉత్పత్తిదారులకు, వారు నిర్ణయించిన ఆ కాశీ చాలని సీలింగు ధరగూడయీనాడు యిప్పించటంలేదు.

మొన్ననేగదా మద్రాసు సివిల్‌సప్లయిస్ కమీషనరుగారు "కొత్త పంట వచ్చింది మొదలు క్రమానుగతంగాధర పెంచుచూ, కొంత కాలందాటినమీదనే సీలింగుధరయిస్తాం" అన్నది.

ఇదేవిధానం ఆహారశాఖ అవలంబించుటవల్ల వచ్చే అనర్థాలు అమితం. ఈ విధానమే

## నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

అప్పరాం పట్టాభిరామయ్య స్థానంలో, వకీలు యం. యస్. నరిసింహరావుగారిని మునిసిపల్ కౌన్సిలుకు ప్రభుత్వం నామినేట్‌చేసింది. (పారలబడతారేమో యిది ఎలెక్షన్లలో గెలుపుగాదు సుమండి!)

• • •

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ అసెంబ్లీ గత 30 తేది ఏర్పడ్డది. వారి తీర్మానాలేమిటో బైటబెట్టలేదు. రెండావుల కుడిచేవారికింద స్థానమిచ్చారు. అందువల్ల "గాంధీజీ మీరు ఉపవాసం చేయవద్దు. మేము మీరు చెప్పినట్లు నడకము" అని తీర్మానించారు. అంతేవరికే తీర్మానంమీద అటు 18, ఇటు 18 ఓట్లువచ్చినవట. అధ్యక్షులు గోపాలరెడ్డిగారు, తమ న్యూట్రల్‌గా వుండిపోయినారు. అందువల్ల ఈ తీర్మానం త్రిశంకుస్వర్గంమాదిర మధ్యలో వూగులాడుతూ వీలబడిపోయింది. మరొకమాటుకు వాయిదా వేసుకొన్నారట. గాంధిగారు యిప్పుడు వరికేవిషయం మరిపట్టు బడుతుంటే నెల్లూరు కాంగ్రెసువారు ఆతీర్మానాన్ని ఓడించడానికి పట్టుదలగావున్నారు. కారణం యితా కమ్యూనిస్టుల కుతంత్రం. కాబోలు?

"దొంగలున్నారు జాగ్రత్త"

• • •

శివిల్ హక్కులనుగూర్చి హిందూకోడ్ సవరణ విషయాన్ని రావుకమిటీ సూచనంపై అభిప్రాయాన్ని తెలపడానికి 6 తేది పురమందిరాన వి. రామస్వామయ్యగారి అధ్వర్యాన సభజరిగింది. హిందూసభవారు కొత్తఅసెంబ్లీ వచ్చేదాక ఇది శాసనంగాకుండా వాయిదా వెయ్యించాలంటారు. అందువల్లనేకాబోలు వ్యతిరేకపక్షం ఎక్కువగా ప్రేక్షకులను సేకరించింది. గల్పా ఎక్కువవల్ల నాటిసభ రద్దుజేశారు. మరొకనాడు ఈసభ జరుగుతుందట. వర్లీకు అభిప్రాయం తీసుకోవాలంటే ఏపక్షంవారుగాని ఓటర్లను తోడకొచ్చేపద్ధతి మంచిదికాదు.

• • •

అల్లంపాటి రమణారెడ్డిగారు తోటలోనుంచి పోగొట్టుకున్నరు 4570 లు దొరికింది. 5 గురు కపాడిపాళెం పిల్లకాయలను అరెస్టుచేశారు.

• • •

ఆల్లూరు పోలీసుస్టేషన్ తగలబెట్టినకేసు సెషల్‌కోర్టు అపీలుకు అనుమతి యివ్వమని హైకోర్టుకు దరఖాస్తు పెట్టబడి గత 28 తేదికి వాయిదా వేయబడి యుండినది. ఎమైందో?

• • •

ఉడ్‌హౌసు యానాదిసంఘంలో పోలీసుచర్య అమానుషం. నాకు చెప్పడానికే అసహ్యంగావుంది. డి. వై. యస్. పి. గారు రహస్యంగా విచారించి విషమైతే సవాబుపేటను మందలించడంబాగు

• • •

పొదలకూరు మోపూరు రామిరెడ్డిగారి ధర్మపత్ని సౌందర్యరాజమ్మగారు అమెరికా ఆసుపత్రిలో రోగులకొరకు ఒకగది కట్టించిరి. దీనికి మొదట మార్గదర్శులు వెలుపల కొట్లుగట్టించిన రేబాలవారు. తర్వాత లోపలగదిని కట్టించిన తిక్కవరపు రామిరెడ్డిగారు. తర్వాత టంగుటూరు లచ్చయ్యగూడ కట్టించారు.

దాతృత్వానికి చెయిజాచుచున్న సౌందర్యరాజమ్మ గారికి అభివందనాలు.

• • •

"కాళిదాస నవంకవయః,
సత్కారం పయః."

7 తేదిరాత్రి కాళిదాసు:- సాంబమూర్తి అయ్యంగార్లు వరవాలేదు. సూరిబాబు పాడేగాని ముఖంలో వచ్చినా భావప్రకటన కనిపించదు. బుర్రముక్క రాజేశ్వరిప్రతిభ మీకు పరిచితమేగదా. కడవకమాల్ యీ దినం మాత్రం నాకునచ్చింది. పఙుచటి సంగీతం, చక్కని నటన, ప్రత్యేకరుచిని కల్పించినవి. ఎంతపెద్దవారైనా తలా ఒకదిక్కునుండివచ్చి అప్పటికప్పుడు రంగుబూసుకున్నందున కలియకరుచి, తక్కువగా వుండకతప్పదు. జాలరీ! నీవూ బాగానే వున్నావులేవయ్యా.

• • •

కాళిదాసు టిక్కెట్లు పల్లెల్లోగూడా అధికార ప్రాబల్యంతో అమ్మనారా?

• • •

చలవాది శ్రీరాములుశెట్టిగారు 2-12-43న సీమెంటుధర బస్తా రు 3-8-3 లు వుండే పాటిరీఅలన్ దొరగారికి రు 6-0-0 ధర చెప్పారనేనేరానికి గజపతినాయుడుగారికోర్టు 7-12-44 కావలిమకాంలో 4 మాసాలు శిక్ష, రు 500 జుల్మానా విధించింది.

• • •

చంద్రా అండ్ కో గారుగు జాస్తిధరకు అమ్మారని 4 మాసాలు శిక్ష, రు 200 జుల్మానా విధించిరి. అప్పీలులో జడ్జి శిక్ష 2 మాసాలకు తగ్గించారు. హైకోర్టు అపీలులో 6 తేది శిక్ష రద్దుచేసి జుల్మానా ఖాయంచేశారు.

నెల్లూరు బజారుధరలు:—

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పు. 1-కి | 156-0-0 |
| రాగులు | | 185-0-0 |
| జొన్నలు | | 208-0-0 |
| సజ్జలు | | 215-0-0 |
| బంగారం (మద్రాస్) నవర 1-కి | | 46-8-0 |
| వెండి | తు॥ 1-కి | 1-4-0 |

## సభలు.

• దర్శి డివిజన్ జమీన్‌రైతు మహాసభ 17 తేదిన గాక 24 తేదిన కురిచేడులోనే జరుగును.

• బాపట్ల తాలూకా బాల కాంగ్రెస్ వైజ్ఞానికసభ 26 తేది బాపట్లలో జమీన్‌రైతు సహాయ సంపాదకులు శ్రీ కె. ఎల్. నింహాగారి అధ్యక్షతన జరుగును. శ్రీ మైనేని రామకోటయ్యగారు ప్రారంభకులు, కె.ఏల్. యన్. శర్మ పతాకోత్సవం. 23 నుంచి 25 వరకు ఆటలు, వ్యాసరచన, వాగ్వాదములలో పోటీలు గెలుపొందినవార్కి బహుమతులు.

• 15 తేది డిశెంబరుకే జయప్రకాశ్ దేశా వళలు జరపమని ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ ఆదేశం.

• వెంకటగిరి తా॥ జ॥ రైతు సం॥ సమావేశం 9 తేది బయంపులో.

## పెన్నలో - పడవ ప్రమాదం

### 1 మనిషిమాత్రం చచ్చాడు.

1 తేదినాడు పగలు 1½ గంటల ప్రాంతంలో నెల్లూరువద్ద పెన్నానదిలో పడవ ప్రమాదం జరిగింది. మా విచారణలో తెలిసిన విషయాలివి:—

ఆ పడవలో 20 మంది ఎక్కవచ్చు, కాని 40 మందిదాకా ఎక్కిస్తున్నారు. మునిగినసమయంలో ఆవైపు నుండి నెల్లూరుటవున్ వైపుకు వస్తున్నది. సుమారు 40 మందిదాకా ఎక్కించారు. పడవవారు తాగివున్నారు. పడవలోనొక్కటంది లోపలికినీళ్లువస్తున్నవి. సగానికి పొయ్యేటప్పటికి నీళ్లు జాస్తి అయినవి. అప్పటికైనా పడవవాళ్లు వెనుక్కు మళ్లించివుంటే ప్రమాదంజరిగి వుండదు. చుక్కాని త్రిప్పే ముసలివారు మొత్తుకుంటున్నాడటగూడ. పడవవాళ్లు తాగి ఆలోచనమేలేదు. నీళ్లు జాస్తివచ్చేటప్పటికి పడవలోవున్న వాళ్లంతా గగ్గోలుగా అరిచారు. అప్పుడు యీప్రక్కనున్న పడవవాళ్లు ఒకపడవను ఎకాయకి వేసుక పరుగెత్తారు. అదిక్కునవున్న పడవవాళ్లు సరకుచేయలేదు. ఇతరులు చేతగానివారు ఆ యాత్రనాదాలువిని ఆ దిక్కునవున్న పడవనుగూడా తోసుకవచ్చారు. రెండు పడవలు రమారమి ప్రమాదంజరిగిన చోటికి వచ్చినవి.

ఇంతలోపల ప్రమాదంలోవున్న పడవలోకి నీళ్లు హెచ్చినందున అపడవ మునిగింది. కొందరు నీళ్లలో ముందుగా దూకినవారు, కొందరు నీళ్లమీద తేలిపోయినవారు, కొందరు యీదినవారు, నానా అవస్థలో వున్నారు. ఇంతలో అదిక్కు యీదిక్కులనుండి వచ్చిన యీ రెండు పడవలు ప్రమాదంలోవున్నవారినందరిని ఎక్కించుకుని ఈదిక్కుకు అంటే టవున్ వైపుకు వచ్చినవి.

ఈ రెండువైపులనుండి వచ్చిన పడవలున్నూ మధ్యనీళ్లలో చిక్కొనియున్న డాక్టరు సోమయాజుల వద్దకు పోలేకపోయినవి. ఈ సోమయాజుల కథ చిత్రం. సోమయాజులు, వీరికుమార్తె శకుంతలమ్మ, ఆమెను ఆశ్రయించుకొన్న వితంతు బాలామె, ముగ్గురు నిరాధారంగా చిక్కున్నారు. సోమయాజులకు వెదురుగడ ఒకటి దొరికింది. దాన్ని పూతబొదుచుకొని నిలబడ్డారు. ఇతనికాలిక్రింద మాత్రం కొద్దిగా యిసుక తగిలిందట. దాన్ని ఆధారంచేసుకొని తనకొమార్తెను, మరొకామెను తన్నుపట్టుకోమని అక్కడనుండి పడవవరకు 10 బారలు యీది వారిద్దర్ని రక్షించారు, ఇంతలో అపడవ తన తల వెనుకవైపు తగిలినందున తెలివితప్పిపోయినారు. ఆయన్ను పడవలోవేసుకుని గట్టుచేర్చారు. బండిలో తెస్తుండగా తెలివివచ్చింది. యిల్లుచేరారు, ఇతనికి ఆ వెదురుగడనే భగవంతుదేవొరకకుంటే సోమయాజులుమాత్రం యీది తప్పించుకునేవాడేమోగాని, ఆయన కుమార్తె, మరొకస్త్రీ, ఆయిద్దరు చింతకొన్దేవారు. సోమయాజుల కుమార్తెతాలూకు పెట్టె ఒకటి పోయిందట. దానిలో పూసాజాబ్రా రు 400 లకు వుంటుందట.

ఇక చనిపోయినవారు ఎందరు అనేది ప్రశ్న? సోమయాజులు, ఆయనకుమార్తె యీ ఇద్దరు 10, 15 మంది మునిగిపోయి వుంటారు అని చెపుతారు. ఆ సమయంలోనే యీ పడవలో ఎక్కడానికి వచ్చి యీపడవ తప్పిపోయి అవతల నీటివస్తున నిలుచుకొని యీకథంతా ప్రత్యక్షంగా చూస్తున్నటువంటి నారసరెడ్డి రామిరెడ్డి, మరిద్దరు చెప్పే స్టేటుమెంటునుబట్టి చూస్తే మునిగి తేలుతున్నవారిలో సుడిగుండంలోబడ్డ యిద్దరిలో ఒకడు యీదుతూ మరొకడిని సర్వవిధాల రక్షించడానికి తంటాలు పడుతుండినాడనీ, చివరకు చూడబోతే ఆ యిద్దరిలో ఒకరు మాత్రం మునిగిపోయివుంటారని చెపుతున్నారు, అపవలో వున్న సోమయాజులు: తనప్రాణం, తన బిడ్డప్రాణం రక్షించబడేదెట్లనా అనే గాభరాలో తక్కిన విషయాలు గమనించే అవకాశంవుండదు. కావునవొడ్డున వుండి ప్రత్యక్షంగా చూస్తున్న నారపరెడ్డి రామిరెడ్డిగారి స్టేటుమెంటే నమ్మవలసివుంది. ఆ ప్రకారమైతే ఒకరుమాత్రం చనిపోయివుంటారు. ఆ ఒకరు పడవవాళ్లకు సంబంధించిన ముసలివాడట. అధికారికి అపాక్నూరి విషయంతెప్ప మరొకరు పలావారు

(కొరవ 6 పేజిలో)

## తరువాత ఫిలిం
## !వినాయకలో



సర్కస్-రాజు
(తెలుగు)

## కాలేజీలో — స్త్రీలసభ

1 తేది రేబాల సుమిత్రాదేవిగారి అధ్యక్షతక్రింద స్త్రీల సభ జరిగింది. రావుకమిటీ సూచనల బలవ రుస్తూ పొణకా కనకమ్మగారు, రాజేశ్వరమ్మగారు, ప్రభావతి,కృష్ణవేణి, శకుంతలమ్మగారలు మాట్లాడిరి.

—రత్నమ్మ.

## మరొక స్త్రీలసభ.

13—12—44 తేది బుధవారం సా. 5-45 గం॥లకు వి. ఆర్. కాలేజియందు స్త్రీలసభ జరుగును. స్త్రీల హక్కులనుగూర్చి, రావుకమిటీ బిల్లు విషయమై ఎ. సి. సుబ్బారెడ్డి, పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి, పొణకా కనకమ్మ, ఆమంచర్ల గంగాధరరావుగార్లుప న్యసింతురు, అల్లూరి అన్నపూర్ణమ్మ గారధ్యక్షత వహింతురు. స్త్రీలు మాత్రము విచ్చేయప్రార్థన.

తిక్కవరపు శకుంతల,

## సూలూరుపేటలో రామదాసు

హరిజన పండు సహాయార్థం "రామదాసు" నాటకం 17 తేది జరుగును. రామచంద్రారెడ్డి, మంటశాల, కామాక్షీదేవి పాల్గొంటారట. అందరు సహాయపడమని కార్యదర్శి ప్రార్థన.

## కావలి డి॥ ము॥ కోర్టులో

స్మాలు 220/1944 రు.

వాది: గడియం కోటారెడ్డి

ప్రతివాది: కొలిపాకుల చిన్నకోటయ్య

ప్రతివాదికి నోటీసు

ఈనెంబరున వాదిప్రోనోటునుబట్టి రు 148-4-0 లకు నీమీద దావాతెచ్చినారు. సదరు దావా నీకు నోటీసుకుగాను 18—12—44 తేదికి వాయిదా వేసినారు. నీకు గల ఆక్షేపణలు వాయిదారోజు పగలు 10 గంటలకు హాజరై తెల్పుకోవలసినది. లేనియెడల నీపరోక్షమందు తీర్మానించబడును.

వంగోలు క్రిష్ణరావు
వాది ప్లీడరు.

## నెల్లూరు డి. ము. కోర్టులో

స్మాలు 430/44.

చవల చంద్రయ్యశెట్టి — వాది.

1. బొండిలి లక్ష్మమ్మ. 2. ఆ. కిషనాసింగు, 3. ఆ. రాజాసింగు మైనర్లయినందున గార్డియను తల్లి 1 వ ప్రతివాది. — ప్రతివాదులు.

పైనెంబరులో వాది ప్రతివాదులమీద 58-13-0 లకు దావా తెచ్చియున్నారు. సదరుదావా 1-వ అడిషనల్ మునసబుగారిఎదుట 12-12-44 నాటికి వాయిదావున్నది. ఆదివం వుదయం 11 గం॥ లకు ప్రతివాదులు బుద్ధునగాని వకీలుగారి ద్వారాగాని హాజరు కానియెడల దావా వారి పరోక్షములో విచారించబడునని తెలుపడమైనది.

స్టోనుహవుసుపేట, } మల్లవరపు శీతాపతిరావు,
నెల్లూరు. 7-12-44. } ప్లీడరు.

## పెన్నలో పడవ ప్రమాదము

(4 వ పేజి కొరవ)

చనిపోయినారని చెప్పేవారు లేరు. కాబట్టి ఒకరే చనిపోయివుంటారని అనుకోవచ్చు.

ఇక పడవలసంగతి:-వీరిమీద ఎవరికి కంట్రోలు లేదు. స్వయంరాజా స్వయం మంత్రి. యీవిషయం ఎన్నోమార్లు ఆందోళన జరుగుతున్నా యీనాటికీ అతీ గతీ లేదు. ఇకనన్నా పెన్నకు నీరువచ్చినపుడు అక్కడ పోలీసు బందోబస్తువుండి సరైన కట్టుదాటు చేయడం అత్యవసరం. అనకట్టమీద గూడ ట్రాఫిక్ బందోబస్తుచేయడం అవసరం, ఈమధ్య గూడా సంగం సబ్‌డివిజనల్ ఆఫీసరు కారులో పోతూ ఆనకట్టమీద బోల్తాగొట్టిన విషయం ఎరుగుదురుగదా! ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నవి. కావున కలెక్టరుగారు యీ విషయంలో గట్టి ఏర్పాటు చేయకుంటే వీలులేదు.

ఈ విషయంలో మునిసిపాలిటి, జిల్లాబోర్డులు రెండూచేరి పడవల కంట్రోలు తమక్రింద బెట్టుకొని తగిన విధంగా ప్రజలకు ఉపకరించవలసియున్నది. మరొక విషయంగూడా. రైల్వే బ్రిడ్జికి ఒకప్రక్కన నడవడానికి వసతి కల్పించేట్లుంటే రు 45 వేలు ఖరుతుందనీ, నడిచేవారివద్ద 0-1-0 వసూలు చేసినా నష్టమొస్తే జిల్లాబోర్డుహామీఇవ్వమనే ప్రపోజలు ఒకటి నిల్వలో వుండినట్లు విన్నాము. బోర్డువారు తిరుగా ప్రయత్నానికివచ్చిన దాన్ని అములుకు తేవలెను.

• • •

పడవవాళ్లతాలూకు జమ్మిపాలెం వాస్తవ్యుడు దాసరి వెంకయ్య అనే కుసలివాడుమాత్రం చనిపోయినాడనీ, యీప్రమాదాన్నిగూర్చి డిప్టీకలెక్టరు వల్లీ కువిచారణ చేస్తున్నాడనీ, 7 తేది 8 మందిని విచారించారనీ, తిరుగా 10 తేది విచారణని తెలుస్తుంది. పడవ స్వంతదార్లు, పనిచేసేవారు కలిసి 6 మందిమీద కేసుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది.

—మా ప్రత్యేక విలేఖరి.


నెల్లూరు వినాయకసినిమాలో డిసెంబరులో విడుదల
చేయనిరీక్షింపుడు.

ఆచార్య అత్రప్రొడక్షను వారి హాస్యరస చిత్రరాజము.

ఆగే - కదమ్

మోతీలాల్, అంజలీదేవి, ముబారక్, మొదలగు సుప్రసిద్ధులు నటించిరి.

మొదటినుంచి తదవరకూ నవ్వే. :: చూచి తీరవలెను.

నెల్లూరు టౌనులో ఇండ్లు, బంగళాలు, నివేశనస్థలములు జిల్లాలో మాగాణిభూములు, ప్రైవేటుగాను బహిరంగ వేలములోనూ, కొనుగోలు, విక్రయములు ఏర్పాటుచేయబడును. పాత పోస్టాఫీసువీధిలో అందమైన బంగళా ఒకటి అమ్మకమునకు సిద్ధముగానున్నది. మంచి వ్యాపారస్థలముల్లోనూ, ఇతర చోట్లలోనూ ఇండ్లు, బంగళాలు అమ్మకానికి ఉన్నాయి. వివరములకు:
మీ లాభమునకు మాతో ఆలోచింపండి. ది నెల్లూర్ ట్రేడ్స్,

ది నెల్లూర్ ట్రేడ్స్
ఆక్షనర్స్.

వేలం 10—12—44 ఆదివారం ఉదయం 10 గం॥ మొదలు
తప్పక దయచేయండి.

ఆంధ్రదేశమందంతటను విజయఢంకా
★ మ్రోగించుచున్నది ★

ప్రతిభా వారి

మహత్తర పౌరాణిక చిత్రరాజము

శ్రీ సీతారామజననం

★

ప్రొడ్యూసర్ & డైరెక్టర్ :
జి. బలరామయ్య

★

కమలాకొట్నీస్
ఋష్యేంద్రమణి
కామాక్షి
గగ్గయ్య బలిజేపల్లి పారుపల్లి తీగెల



రాబోవు చిత్రము
ముగ్గురు మరాటీలు

ఆదర్శ ప్రణాళిక

# ఇండస్కో : అదీ మాట

యం. ఆర్. మసానీ

పైని వివరించిన ఈ ఆశయములను గనక మనం మనసులో వుంచుకుంటే సంపత్తిని అధికం చేయడమేగాక ఆ సిద్ధాంతాలమీద ఆధారపడిన సమాజనిర్మాణం నిర్విఘ్నంగా కొనసాగేటట్లు మనం చూడవలసివుంటుంది. ఇటువంటి వ్రణాళిక, ఇతర విషయాలెల్లావున్నా, మొదట సమాజంలోని హెచ్చుతగ్గులను సరిచేయవలసివస్తుంది. ఆర్థికంగా వేర్వేరు వృత్తు లవలంభించేవారి మధ్యగల భేదములనంటి, పల్లెలకు పట్నాలకుగల భేదమనంటి, మనిషికి యంత్రానికిగల అంతరం అనంటి. ఈ విభేదముల వల్ల కలిగిన విపర్యాసం పోవలెను. ఆర్థికంగా సమాజంలోని ముఖ్యవర్గముల మధ్యగల తారతమ్యం ప్రపంచదృష్టిని విశేషంగా ఆకర్షించింది. వర్గ సంఘర్షణలే చరిత్రతగల వివిధసంఘర్షణలని కార్ల్ మార్క్సు తాత్పర్యంతీసి లోకానికి చాటినందువల్ల అది సార్థకమైనది. అందుచేత సామాజిక జీవనంలో ఆర్థికంగా వివిధమైన వృత్తులుగల వారికి సమరంగం ఏర్పడవలెనని ప్రత్యేకంగా ఈనాడు చెప్పవలసిన అగత్యంలేదు.

మనిషికి యంత్రానికిగల అంతరంవచ్చిన కారణమేమిటంటే, యంత్రాలద్వారా ఉత్పత్తి సమిష్టిగా జరిగినా, వాటిసామ్యం వ్యక్తులచేతులలో లేక కొందరు వ్యక్తులుకలిసి చేరిన కూటముల చేతులలో వుంటూవుండడం అని చెప్పవచ్చును. 18, 19 శతాబ్దంలో ఉత్పత్తి సమిష్టిగాజరిగే ఉద్యమం నడిచింది. 20 వ శతాబ్దంలో యంత్రాలమీద, వాటిఉత్పత్తిమీద సమిష్టిపెత్తనం సంపాదించవలెను. పారిశ్రామిక విప్లవంలో ఇక వేయవలసిన అడుగు ఆదొకటే మిగిలియున్నదని అనుకుంటున్నాము. ఆ అడుగు వేసేశక్తి మానవునికి కల్గిందాకా, యంత్రం మనిషికి కీడు, మేలుకూడా ఒకసారి చేస్తూవుంటుంది; శ్రమ తగ్గించి, స్వేచ్ఛ నిస్తుందికాని, తిరిగి వానిని తనకు దాసునిగాజేసికొని, క్రిందికి త్రొక్కేస్తుంది: ఒకదావున వానికి బంధదారికి తప్పిస్తుంది. మరొకతావున వానిని బహుబాధపెడుతుంది.

యంత్రాంపై సమిష్టిపెత్తనం జరిగేప్రయత్నం పారిశ్రామిక విప్లవంలో ఇంతవరకు సర్వత్రా జరగలేదు. గనక, ఇక అది అయ్యేపనికాదని, తమకు దరిద్రానం ఏర్పడిందని పెట్టుబడివిధానపు అవలంబకుల్లాహించేటట్లున్నది.

మనదేశంలో పల్లెకు పట్నవాసానికి గల తేడా అపరిమితం. పల్లెలోని చిన్నరైతు, వ్యవసాయపు కూలీల పట్నవాసంలోని వారికి పోల్చిచూస్తే కనిపించే వైపరీత్యానికి ముందు పెట్టుబడిదారులకు, కార్మికులకుగల వ్యత్యాసంగొడవ ఒక లెక్కలోనిదికాదు. వ్యవసాయం గిట్టుబాటుకాదని విలపించడం, జనసామాన్యానికి కొనుగోలుశక్తి బహు తక్కువని రకరకాల ఫిర్యాదులు వినిపించడం దేనిని సూచిస్తున్నది? ఆర్థికంగా సర్వతోముఖంగా అభివృద్ధి జరగలేదని, జాతీయ జీవన అంగ నిర్మాణంలో ఒక భాగాన్ని బొత్తిగా నిర్లక్ష్యంచేయడం జరిగిందని స్పష్టమవుతున్నది. పల్లెకు పట్నవాసానికిగల విపరీత వ్యత్యాసంకూడా ఇందువల్లనే కలుగుతున్నది.

ఇప్పుడిక మనం ఆలోచించవలసినది- వివిధ తరగతులమధ్య, మనిషికి యంత్రానికి మధ్య, పల్లెటూళ్లకు పట్నవాసాలకు మధ్య సమరంగం కుదర్చటం, అమిత శీఘ్రంగా వివిధమైన సామాజిక వ్యవస్థవల్ల సాధ్యంకాగలదు అన్నసంగతి. దీనిపై రెండభిప్రాయములున్నవి. ఇవిరెండు పరస్పర విరుద్ధమైన తీవ్రాభిప్రాయాలు: ఒకవాదం ప్రభుత్వాన్ని సర్వాధికారిగాజేసి దానిద్వారా ప్రణాళికలను అమలు జరిపించి, ప్రజల అవసరాలను తీర్చవలెనంటుంది. రష్యాలో వృద్ధిపొందిన కమ్యూనిజం, జర్మనీలో పోషలిజంవాదం, ఇటలీలోని ఫాసిజం- ఇవన్నీ ఈ తత్వాన్ని బలపరచేవే. వీటన్నిటి ప్రకారం కేంద్రీకృతమైన ఒక బ్రహ్మాండ రాజకీయ, పారిశ్రామిక యంత్రంద్వారా మహాశక్తివంతమైన, సర్వాధికారంగల ప్రభుత్వం, పైనుండి క్రిందివరకువుండే విరంకుశోద్యోగవర్గం సాధనంగా వ్యవహరిస్తూవుంటుంది

### గాంధీజీ మతం

ఇక దీనికి విరుద్ధమైన రెండవవాదం ప్రభుత్వాన్ని, పెద్దఎత్తున పరిశ్రమవ్యాప్తిని త్రోసిపుచ్చి నడుస్తుంది. ఈవాదం నేడు మనదేశంలో ముఖ్యంగా ప్రబలంగావున్నది. గాంధీజీ ఇటీవలనే 1942 జూలైలో లూయీఫిషర్‌తో ప్రస్తావించిన ముచ్చటలో ఇది సువిదితమైవున్నది. 'గాంధీజీతో ఒకవారం' అనే పుస్తకంలో ఫిషరు దానిని ప్రకటించారు. గాంధీజీ వాక్యాలివి: "నేడు అధికారకేంద్రం న్యూఢిల్లీ, కలకత్తా, లేక బొంబైలోవున్నది. దేశంలోని 7 లక్షల గ్రామాదుల్లోనూ దానిని పంచవలెనని నేనంటాను. అంటే అధికారం అన్నది ప్రత్యేకంగా వుండదు. స్వచ్ఛందంగా సహకారం నెరపినందువల్ల ఉద్భవించే నూతనవ్యవస్థ. సోవియట్ రష్యాలోని నూతన వ్యవస్థకంటె ఎన్నోరెట్లు ప్రశంసనీయంగా వుండగలదు. రష్యాలో విపరీతమైన దౌష్ట్యం వున్నదని కొందరంటారు. కానీ అది అందువల్లనే దీనాతి దీనులకు, నిరుపేదలకు శ్రేయస్కరంగా వుంటున్నదని కూడా అంటారు. నాకుమాత్రం అందులో మేలుబహు స్వల్పమాత్రంగా కనిపిస్తుంది."

ఇదంతా బహు పాతపద్ధతనీ ప్రస్తుత సామాజిక సంబంధమైన కడగండ్లను, దురవస్థలను ఇది తొలగించలేదనీ, మళ్లీ పూర్వపు గర్భదారిద్ర్యపు స్థితికి దారితీస్తుందనీ ఈవాదాన్ని హేళనచేయడం పరిపాటి అయింది. సైన్సు, పరిశ్రమ వ్యాపారాంలో శ్రమించి సంపాదించిన సాధనాలు మూలపడిపోవడం అంటే మనసుకు కష్టంగానే వుంటుంది. ఈ సాధనాలు చాలవరకు జనానికి శ్రమ తగ్గించినవి. నిన్న మొన్నటివరకు పైని వివరించిన రెండు మార్గములలో మొదటిదానినే అధునికులు అనుసరించారు. నిన్న మొన్నటివరకే, అంతే. అపద్ధతినే ఆతి దీర్ఘకాలం అంటిపెట్టుకునివుంటే, ఆ అధునిక మన సత్వంకూడా పనికిమాలినదైపోయే ప్రమాదం వచ్చిపడే సమయం ఆసన్నమైనది. ఇందులో విశేషమేమిటంటే ఏ సైన్సు సాధనాలద్వారా కొత్తవి కనిపెట్టబడి అధునిక పాశ్చాత్య నాగరకత, పరిశ్రమాభివృద్ధికి దోహదం జరిగిందో, అవే సాధనాలు పైని వివరించిన రెండు మార్గాలకు సమరంగం కుదిరే లాగువ వ్యవహారం జరిగేటందుకు మనలని పురిగొల్పుతున్నవి. (సశేషం)

# వడపోత విధానం

(3,వ పేజి తరువాయి)

లమని జోసిస్టులు అడుగవచ్చు," కనుకదానికిముందరే జవాబుచెప్పరాము. ఉదాహరణకు మదరాసు L. I. M. విద్యార్థులసమ్మె తీసుకొండి. వారు తమ హక్కులకొరకు సమ్మెసాగిస్తున్నారు. ప్రభుత్వము స్కూలును మూసేస్తానన్నది. విద్యార్థులు మటుకు జయప్రదముగా సమ్మెసాగించారు. కాని "ప్రజాశక్తి" లో కమ్యూనిస్టులు "స్కూలుమూస్తే నష్టపడేది విద్యార్థులుగాని ప్రభుత్వముకాదు. కనుక విద్యార్థులు సమ్మెను మానవలసినది.....విద్యార్థులు వెంటనే తాము స్కూలుకు హాజరగుటకు సిద్ధముగానున్నామని ప్రకటించవలయును." అని రాశారు. చూడండి వీరు విద్యార్థుల హక్కులకొరకుకూడా సమ్మెవద్దంటారు. రెండవది రావల్పిండి గార్డన్ స్కూలు తీసికొండి. విద్యార్థులకు అధికారులు అన్యాయంచేయుటవలన సమ్మెమొదలుపెట్టారు. విద్యార్థులందరు ఐక్యముగా సమ్మెచేస్తుంటే (20-6-44) A. I. S. F. వారు (జోషి కమ్యూనిస్టులు) మలు విద్యార్థులతోను, వారి తలితండ్రులతోను విద్యాలయాధికారులు తీవ్రచర్య తీసుకొంటారు గనుక కాలేజికి హాజరుకావలసినదనియు, కాలేజికి పంపవలసినదనియుచెప్పి సమ్మెను విఫలముచేయ చూచారు. కాని సమ్మెమటుకు కుక్కకాటుకు చెప్పుదెబ్బన్నట్లు మరింత జయప్రదముగా సాగింపబడినది.

### పదండి ముందుకు

కనుక కమ్యూనిస్టు విద్యార్థి సంఘమువలె అధికారులను వేడుకొనుటకు బదులు విద్యార్థికాంగ్రెసు విద్యార్థులను తమ హక్కులను సంపాదించుట కొరకు ఐక్యకంఠంతో అవసరమైతే పోరాటముకు గూడ వెనుదీయదు.

విద్యార్థులారా! అందరముకలిసి ఐక్యకంఠంతో మీ హక్కుల కొరకు మన ఆశయమైన స్వాతంత్ర్యము, శాంతి, అభ్యుదయములను చేరుటకు విద్యార్థి కాంగ్రెసు జెండానే చేబూని "పదండి ముందుకు పదండి త్రోసుక"పోదాం పోదాం పైపైకి.

అఖిలభారత విద్యార్థి కాంగ్రెసుదై వడపోత విధానము. నశించాలి.


ఈశ్వర్సు
రత్నపురుష లేహ్యం
బలము, యౌవనముకు
(అన్నిషాపులలోను)

శ్రీనివాసలాడ్జి
అత్తితోట అగ్రహారం :: కాపువీధికి యెదురుగా
— నెల్లూరు —
కొత్తరుచులు — కొత్త తయారులు — శుభ్రమైన భోజనము — ఆదరముతోటి వడ్డన.
ఒక సారి వచ్చి చూండి:
:: వివరాలు: ట్రంకురోడ్డు ఆర్యభవన్‌లోగూడా ::

తేది నిరీక్షింపుడు! తేది నిరీక్షింపుడు!!
లలితా మెడికల్ స్టోర్సు
ఇచ్చట ఇంగ్లీషు ఆయుర్వేద మందులు క్రమమైన ధరలకు దొరకును
ట్రంకురోడ్డు - - - - - - - - - - - - నెల్లూరు.



నెల్లూరుజిల్లాకు డిస్ట్రిబ్యూటర్లు:
బాబా స్పోర్ట్సు కంపెనీ.
ట్రంకురోడ్డు. :: :: నెల్లూరు.

నాట్యమునకు —
నవ నాగరికతకు —
నమ్మకానికి - వస్త్రాలయం
: భారతీ మార్టు :
ఎస్ప్లనేడ్ ట్రంకురోడ్డు
మదరాస్ :: నెల్లూరు

పక్షవాతమునకు-
PARALYSIS CURE (Regd)
మా మందు అమోఘంగా పనిచేస్తుంది. ఆవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7-0-0
డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
శ్రీ
దివాకర స్టోర్సు
ట్రంకురోడ్డు, :: నెల్లూరు.

కుష్ఠు, బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటీచికిత్స. క్యాటలాగు ఉచితము, డి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు. వి. రెడ్డి & కో. (తిలక్షద్దు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

దుర్గలకోటా పన్నలు
5 ప్రశ్నలు వ్రాసి కవరులోయుంచి సీల్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీ సీల్డ కవరునహా పంపుటకు రు. 2-0-0.
సవత్సరఫలితం నెలలవారికి 3-0-0.
—మెస్మరిస్టు
మల్లాప్రగడ రామారావు, తెనాలి.

JAMUNA
HERBAL OINTMENT
CURES ANYTHING ON THE SKIN POSTIVELY
SOLD ALL OVER
RISAY CHEMICALS GUNTAKUL
జమున
వనమూలికలతో తయారైన పైపూతమందు.
ఎట్టి చర్మరోగములనైనా గ్యారంటీగా నయం చేయును.
అన్నిషాపులలోను విక్రయించబడును.
పిశే, కెమికల్స్, గుంతకల్లు,
ఏజంట్సు : లలితా మెడికల్‌స్టోర్సు,
ట్రంకురోడ్డు, :: :: నెల్లూరు.

## పాకీస్థాన్ - ప్లెబిసైట్

(3 వ పేజీ కొరవ)

గాంధీజీ సూచించిన పంచాయతీ పద్ధతిని త్రోసివేయడంలో అంతర్జాతీయంగా అంగీకారమైన ఒక పద్ధతిని జిన్నా తుంగల్లో త్రొక్కేశారు. జిన్నాకు ఇష్టమైనా, కాకపోయినా, ఈ యుద్ధానంతరం ఒక నూతన అంతర్జాతీయ వ్యావహారిక విధానం తప్పక అమలులోకి వస్తుంది. చాలమంది ముసల్మానులకు ప్రత్యేకజాతి సిద్ధాంతం గిట్టదు. అందుచేత తన వాదం సబబైనదని జిన్నా ఏనాటికైనా రుజువు చేసుకోవలసేవుంటుంది. భవిష్యత్తులో ఈ ప్రత్యేకజాతి సిద్ధాంతాన్ని మునుపటికంటె మరికొంచెం ఉదారంగా సరసంగా ఆదరించడానికి లోకం సిద్ధపడవచ్చును. ఐనప్పటికీ దానికి నిజమైన సాంఘిక రాజకీయ ఆధారములున్నవని స్పష్టం కావలసేవుంటుంది. ఎదో ఒక పాక్షికలు కొందరు సిద్ధాంతులు బయలుదేరి దానిని ప్రతిపాదించినంత మాత్రాన ఆశయం సిద్ధించదు.

'విచిత్రమైన, అనేక తాత్పర్యాలకు తావుగల స్వయంనిర్ణయ సూత్రాన్ని నిర్వచిస్తూ, 1918 సంవత్సరంలో వుడ్రోవిల్సన్ (అమెరికా ప్రెసిడెంటు. 'పరస్పరవిరుద్ధమైన పూర్వపు శత్రుంను స్థిరంగావుంచడం గానీ, క్రొత్తవాటికి ప్రవేశం ఇవ్వడంగానీ జరగకుండా' స్పష్టంగా నిర్ణయమైన జాతీయాశయములను సిద్ధింపజేయవలెనని ప్రకటించారు. 'పోటా పోటీలపడేవారి వాదాలకు లొంగిపోవడం, తదనుగుణంగా సర్దుబాటు చేసుకోవడం కూడదని అన్నారు. ఆయా ప్రాంతవాసుల శ్రేయస్సుకు హితమైన విధంగా అన్నిప్రాంతీయ సరిహద్దు నిర్ణయములు జరుగవలెనని చెప్పినారు. నేడు ముస్లింలీగ్ వాదాన్ని స్వయంనిర్ణయ సూత్రానికి సమన్వయింపజేసే వారెవరూ అంత పట్టింపుగా వుండడంలేదు.

కమ్యూనిస్టులకుకూడా హైదరాబాదును చీల్చడం కష్టమే. దక్షిణభారత రాజకీయాంకు అడకీలకస్థానం జాతుఃసంఖ్య నానాటికి పెరిగివస్తుందని మొదట స్వయంనిర్ణయ సూత్రాన్ని ప్రతిపాదించినపుడు తను అనుకోలేదని వుడ్రోవిల్సనే దరిమిలాన ఒప్పుకున్నారు. ఈసూత్రంలో అంతర్గర్భితమైవున్న విషమసమస్య ఏమిటంటే. దానిని అమలు జరిపితే దాని ఉద్దేశం రూపు మాసిపోతుంది. అందుకనే సిక్కుల వైఖరి తెలిసిన జిన్నా రెండుజాతుల సిద్ధాంతాన్ని అంటిపెట్టుకుని వుంటానంటారు.

Copy right. National Press Syndicate.

## నూజవీడు విద్యార్థికాంగ్రెసు ప్రచారకదళం.

నూజవీడు విద్యార్థికాంగ్రెసు కార్యదర్శి పాతూరు వెంకటేశ్వరరావు (జూనియర్) గారి యాజమాన్యమున ప్రచారకదళంగా ఏర్పడి నవంబరు 25 తారీకున బయలుదేరి నూజవీడు, పోతురెడ్డిపల్లి, గోగులంపాడు గ్రామములలో ప్రచారంచేసుకుంటూ ముసునూరుగ్రామంచేరారు. గ్రామంలోని సుప్రసిద్ధ కాంగ్రెసువాది శ్రీ దాసరి ఉనకోటిగారి ఆతిథ్యము స్వీకరించిరి. రాత్రి బహిరంగసభ జరిగెను. సభకు ధనకోటిగారు అధ్యక్షత వహించిరి. జూనియర్ గారు బాల, యువజన, కిసాన్ కాంగ్రెసులలో చేరమని ప్రజలనుద్బోధిస్తూ, కమ్యూనిస్టుల దేశద్రోహకర పాలసీని విమర్శించిరి. మరునాటిఉదయం చింతలపల్లిగ్రామంలో యువజనకాంగ్రెసువర్కరు వెంకటేశ్వరరావుగారి ఆతిథ్యమును రామకృష్ణారావుగారి ఆతిథ్యమును స్వీకరించిరి. శ్రీ రామకృష్ణారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. కమ్యూనిస్టుల తరపున తాలూకా యువజనసంఘ అధ్యనైఖరట సత్యం. లేచి కమ్యూనిస్టులు కాంగ్రెసుభక్తులనిరి. జూనియర్ గారు వారు మాట్లాడినది అబద్ధమని తీవ్రముగా విమర్శించిరి, రాత్రికి లక్ష్మయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. కామ్రేడ్ సత్యం అక్కడా తయారవగా ప్రజలే అతడు మాట్లాడకూడదనిరి. 27 ఉదయం ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెసు మహాసభకు చందాలు వసూలుచేసుకొని నూజవీడు చేరిరి. ప్రతిచోట ఉమామహేశ్వరరావుగారి జాతీయగీతములతో సభలు ముగిసెను.

—మా.వి.

## కృష్ణాజిల్లా కాంగ్రెసు అసెంబ్లీ

28—11—44 తేదీ మధ్యాహ్నం 12 గంటలకు కృష్ణాజిల్లా కార్యనిర్వాహకవర్గ సమావేశము శ్రీ కాశీనాధుని పూర్ణమల్లికార్జునుడుగారి అధ్యక్షత క్రింద సమావేశమై తాలూకా, పట్టణ, ఫిర్కా, గ్రామ సమితులను ఏర్పాటుచేయుటకుగాను ఈ క్రింది వారిని సమావేశ కర్తలుగా ఏర్పాటుచేసిరి.

### సమావేశకర్తలు

దీపాల బుచ్చిరాజుశ్రేష్ఠి (నందిగామ తా॥) పొన్నూరి రాధాకృష్ణమూర్తి (తిరువూరు) కోనేటిమూడి వెంకటసుబ్బయ్య (బెజవాడ) బలుసు విశ్వేశ్వరరావు (గుడివాడ) మేకల రాములు (నూజవీడు) కాకినేని వెంకటసుబ్బయ్య (గన్నవరం) దుబ్బా నర్సయ్య (కైకలూరు) వల్లభనేని కాశీవిశ్వనాధం (దివి తా॥) రామరాజు పట్టాభిరామారావు (బందరుపట్టణ, తా॥) బైపల్లి అప్పలస్వామి (బెజవాడ పట్టణ) మూల్పెల్ల రామారావు (గుడివాడ పట్టణ) దశిక సూర్యప్రకాశరావు (నూజవీడు పట్టణ)

తాలూకా, పట్టణముల సాధారణ సభ్యులసంఖ్య 25 మందికి మించకుండాను, కార్యనిర్వాహకవర్గములకు 10 మందికి మించకుండాను సభ్యుల నేర్పాటు చేయవలయును.

ఫిర్కాకు 15 మంది సాధారణసభ్యులు మించకుండాను, 4 గురు కార్యనిర్వాహకవర్గ సభ్యులు మించకుండాను, గ్రామమునకు సాధారణసమితి, కార్యవర్గములను భేదములేకుండా 5 గురుకు మించకుండాను ఒకసమితిని ఏర్పాటుచేయవలయును.

పై ఎన్నికలు తాలూకా, పట్టణములు 15-12-44 తేదీలోపలను, ఫిర్కా, గ్రామ ఎన్నికలు 31-12-44 తేదీలోపలను్న జరుపుటకు తీర్మానించడమైనది.

### బందరు

పట్టణ యువజనకాంగ్రెసు ఆధ్వర్యమున శ్రీ నృశ్రీవరపు కోటయ్యగారి అధ్యక్షతక్రింద, డా॥ పట్టాభి సీతారామయ్యగారి జన్మదినోత్సవమున బహిరంగసభ వర్తకబాగ్ లో రాత్రి 10 గంటలకు జరిగెను. రాత్రి గం. 8 లకు పట్టాభిగారి పటములో యువజన కాంగ్రెసు పెద్ద వూరేగింపు బయలుదేరదీసెను. 'యువజనకాంగ్రెసుకు జై' "పట్టాభిగారికి జై" అనే నినాదములు పట్టణమంతయు మారుమ్రోగెను. పురజనులందరు ఊరేగింపుచూచి ఆనందించిరి.

తరువాత పట్టాభిగారి జీవితమునుగూర్చి శ్రీ తింటు అప్పలస్వామి, బుద్ధిరాజు రాజగోపాలరావు, సోమంచి లింగయ్య మొదలైనవారు ఉపన్యసించిరి.

## కొమ్మూరులో బాపట్ల తాలూకా యువ కాంగ్రెస్ సభ

బాపట్ల తాలూకా యువజన కాంగ్రెస్ కార్యవర్గం సమావేశమై జనవరి రెండవ వారంలో కొమ్మూరులో తాలూకా మహాసభ జరుపుటకున్ను, మొదటివారంలో ఆటల పోటీలు జరుపుటకున్ను తీర్మానించి యువజన కాంగ్రెస్ సభ్యులు ఆ పోటీలలో పాల్గొనాలని కోరిరి. చెడుగుడు, ల్యాంగ్ జంప్, రన్నింగ్ రేస్ పోటీలు, వైజ్ఞానిక పోటీలు మొదలగు పోటీలు జరుప నిర్ణయించిరి.

### ముదునూరు

1—12—44 తేదీ రాత్రి 8 గంటలకు ముదునూరులో కృష్ణాజిల్లా కాంగ్రెస్ అసెంబ్లీ ఆధ్వర్యాన గొప్ప బహిరంగసభ జరుపబడెను. సభకు శ్రీ పాలడుగు సుబ్బారావుగారు అధ్యక్షతవహించిరి. దూపాటి కోటేశ్వరరావు, యస్. వి. యస్. ప్రసాదరావు, పాలడుగు లక్ష్మయ్యగార్లు వుపన్యసించిరి.

సభకు యితర గ్రామాలనుంచి కూడా చాలమంది ప్రజలు హాజరైరి. సుమారు వెయ్యిమంది సభ కేతెంచిరి.

—మా.వి.



# విద్యార్థి, యువజన కాంగ్రెస్‌లు

## చింతలపూడి

చింతలపూడితాలూకా మాజీ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ పులిపాటి శ్రీరాములుగారి అధ్యక్షతను చింతలపూడి కాంగ్రెసు యువకుల సమావేశమై గాంధీజీ ఏకైక నాయకత్వమందు సంపూర్ణ విశ్వాసము ప్రకటించుచు, వారి ఉపవాసదీక్ష విరమించుకోవలెనని కోరుచు, నిర్మాణకార్యక్రమాన్ని అమలు జరపడానికి తీర్మానించారు.

మ॥ గా॥ జిల్లా కాంగ్రెసుకమిటీ ఆర్గనైజరు శ్రీ గద్దె విష్ణుమూర్తిగారు నిర్మాణ కార్యక్రమాన్నిగూర్చి విపులముగా పున్యసించినమీదట యీక్రిందివార్ని కార్యవర్గముగా ఎన్నుకొనిరి.

అధ్యక్షులు: శ్రీ కొత్తపల్లి లక్ష్మీనారాయణగారు. కార్యదర్శులు: శ్రీ అంబటి వెంకటేశ్వరరావుగారు. శ్రీ గర్లపాటి వీరరాఘవయ్యగారు. మరి 9 మంది సభ్యులు.

## కొల్లూరు

కొల్లూరు విద్యార్థికాంగ్రెస్ తరపున ఆటల పోటీలలో గెలుపొందినవారికి 1 తేది కంభ్రికి బ్రహ్మయ్యగారి అధ్యక్షతక్రింద బహుమతులొసంగబడెను. గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్ ఆర్గనైజర్ శ్రీ. పాండురంగారావుగారు విద్యార్థి కాంగ్రెసును గురించి ఉపన్యసించారు.

## దెందులూరు

20-11-1944 సోమవారము నాటిరాత్రి దెందులూరు గ్రామములో యువజనకాంగ్రెసు అధ్వర్యాన మండలపు సూర్యనారాయణగారి అధ్యక్షత క్రింద బహిరంగసభ జరుపబడెను. బహిరంగసభలో శ్రీ బూపతి కోటేశ్వరరావుగారు ఉపన్యాసమునొసంగిరి.

శ్రీ కోటేశ్వరరావుగారు ప్రస్తుతము దేశపరిస్థితుల గూర్చి, కాంగ్రెసుకు కమ్యూనిస్టులు వ్యతిరేకులనియు, కమ్యూనిస్టులు కాంగ్రెసువాదులుకారనియు విస్పష్టముగా ఉపన్యసించిరి. దానిమీదట కమ్యూనిస్టులు ఉపన్యాసకుని కొట్టబోయిరి. కాని ప్రజలు వారిని నివారించి, పూర్తిగా వారిచర్యను గర్హించిరి.

తరువాత రాష్ట్ర యువజనకాంగ్రెసు కన్వీనరుగారైన శ్రీ రామకుమారవర్మగారు కమ్యూనిస్టు సాహిత్యములో కాంగ్రెసు తదితర సంఘముల నేవిధముగా బలహీనపరచవలసినదిగ వారు వ్రాసుకున్నదానిని బహిరంగపరచిరి. వారి సాహిత్యమంతయు ప్రజలకు విపులీకరించి ఉపన్యసిస్తుండగా, తిరిగి మరల వారు (కమ్యూనిస్టులు) కొట్టబోయిరి. కాని ప్రజలు వారికి తగిన సమాధానమునిచ్చిరి.

వర్మగారు ఊరిలో పెద్దలకు తానుచెప్పినవన్నియు రికార్డుపూర్వకముగా చూపిరి. అదిచూచి అక్కడ వుండిన ప్రజలందరు ఆశ్చర్యపడిరి. అప్పటికి రాత్రి సుమారు 2 గంటలయినది.

## నర్సారావుపేట

29 తేది సాయంత్రం 6 గంటలకు నర్సారావుపేట పట్టణ యువజనకాంగ్రెసు సాధారణ సభ్యుల సమావేశము శ్రీ యస్. బాలకోటయ్య (గుంటూరు జిల్లా యువజనకాంగ్రెసు అధ్యక్షులు) గారి అధ్యక్షతన జరిగినది. యువజనకాంగ్రెసు ఆదర్శములను గురించి శ్రీ ఉదరా వెంకటేశ్వర్లుగారు ఉపన్యసించిరి. తదుపరి అధ్యక్షులుగా శ్రీ కపిలవాయి కాశీరామారావుగార్ని, ప్రధానకార్యదర్శిగ శ్రీ పి. శ్రీనివాసరావుగార్ని, సహాయకార్యదర్శులుగ శ్రీ వమిడిపాటి రామారావు, ఆంజనేయులుగార్లను ఇంకను 7 గురు కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకొనిరి.

## కంకిపాడు

29 తేదీన యువజనకాంగ్రెస్ ప్రాథమికసభ్యులు శ్రీ భోగరాజు కోదండరామయ్యగారి అధ్యక్షతను సమావేశమై శ్రీ అడపాల లక్ష్మయ్యగార్ని ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంటుగ తప్పీరు సుబ్బారావుగారిని, కార్యదర్శిగ తప్పీరు వెంకటేశ్వరావుగార్ని, కోశాధికారిగ గుడివాడ కోటేశ్వరరావుగార్ని యెన్నుకొన్నారు. మరి 5 గురు కార్యవర్గసభ్యుల నెన్నుకొనిరి. కాంగ్రెస్‌నాయకుల విడుదలచేయాలని, గాంధీజీ దర్శించాలని, నిర్మాణకార్యక్రమం సాగించాలని తీర్మానించుకున్నారు.

## పిల్లవాడు - తప్పిపోయినాడు

నాకుమారుడు 10 సం॥ వయస్సు - కొద్దినలుపు పొట్టి - పేరు కృష్ణుడు. 8 వ తేది తప్పించుకపోయినాడు. పోచికిపోరికితే తెలుపకోరుచున్నాను.

పగడాల బంగారునాయుడు
టేపాప. పెద్దబజారు. నెల్లూరు.

## కావలి డి. ము. కోర్టులో

అసలు నెం 112/44.

వాది: తిమ్మలపెంట జానకిరామయ్య

ప్రతివాద్లు: 1. కాకర్లపూడి కలగంరాజు.
2. ఆ. పద్మరాజు పురఫ్ లాతరాజు.
3. ఆ. వెంకటసుబ్బరాజు
4. ఆ. నర్సరాజు.

ప్రతివాదులమీద వాది ప్రోనోటునుబట్టి దావాచేశినందుకు మీకు నోటీసునిమిత్తము తే 15-12-44 దికి వాయిదా వేశియున్నారు. గనుక ఆదినం 10 గంటలకు మీకుగల ఆక్షేపణలను తెల్పుకొనవలయును. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

యం. రామస్వామిఅయ్యరు, బి. ఏ.
వాది ప్లీడరు.

## కనిగిరి డి॥ ము॥ కోర్టులో

అసలు 729/44. I. A. 1133/44.

వాది: తాళ్లూరి కొండయ్య

ప్రతివాద్లు: 1. అయులూరి యల్లమ్మ
2. కామసాని రమణయ్య

యీ నెంబరు వాది 2 వ ప్రతివాది వయిన పొందిన నాగరాజుకుంట వి. పి. 2/42 రు డిక్రీ దాకీనిన్ని యితర క్రిడిటర్ల దాకీలనున్నూ ముంచదలచి లాలాచిగాను ప్రతిఫల శూన్యముగాను 2 వ ప్రతివాది తన లాలూకు స్థిరాస్తిని 1 వ ప్రతివాది వగైరాలపేర అన్యాక్రాంతముచేయుచూ దస్త్రావేజులు వ్రాయించినాడనిన్నీ సదరు విలేజికోర్టు నెం 2/42 రున్నైడిస్ట్రిక్టు మునసబు కోర్టువారు ఇ. ఏ. 541/43 రున చేసిన క్లెయిం ఆర్డరును రద్దుపరచమని వాది తనతరపునను, యితర క్రిడిటర్ల తరపునను, representative suit దాఖలుచేసియున్నారు. యీ దావాలో పాల్గొనదలచిన క్రిడిటర్లు 20-12-1944 తేదిన పైకోర్టుకు హాజరై తెలుపుకోవలసినది.

కనిగిరి 4-12-1944.
తుర్లపాటి పెదరంగయ్య
వాది ప్లీడరు.

## కావలి డి॥ ము॥ కోర్టులో

వారంటు యిరాకా

O. S. 38/1940

ట్రాన్సఫర్ డిక్రీహోల్డరు: దగ్గు మాలకొండయ్య

జడ్జిమెంటు డెటర్లు: 1. ద్రోణాదుల లక్ష్మీవమ్మరు వగైరాలు.

ప్రతివాదుంతాయాకు యీలం జరుగవలసిన స్థిరాస్తి యీ స్తిహారివట్టి నెల్లూరు డి. రి. యిలాకా కావలి సబ్ రిజిష్ట్రారులో చేరిన కావలి తాలూకా కొమ్మి గ్రామంలో ప్రతివాదులకు హక్కుఆనుభవ స్వాధీనం గల సర్వే నెం 477/4 ను కొత్తమాగాణి య 1-99 ట్లులో పడమరభాగం య 0-99½ ట్లుకు హద్దులు తూర్పు ద్రోణాదుల లక్ష్మయ్యభూమి. దక్షిణం పడమర పంటకాలువ. ఉత్తరం చెరుకూరు రంగయ్యభూమి కొంతవరకు. మన్నెం పిచ్చయ్యభూమి కొంతవరకు యీ హద్దులలోని పై య 0-99½ ట్లు శిస్తు రు 6-5-10 లుగల భూమిక్రయం రు 150-0-0 లైన పాటలు 18-1-1945 తేదిన కావలి డి. మునసబు కోర్టువారు యీలం జరుపుదురు గాన హెచ్చుపాటలు పెట్టదలచినవారు పైతారీఖున పైకోర్టువద్ద పెట్టుకొనవలెను.

కావలి 30-11-44.
వి. కె. సుబ్బయ్య
వాది ప్లీడరు.


# డిశంబరు 14 వ తేదీ ★

ఆంధ్ర దేశంలోని అన్ని ముఖ్యకేంద్రాలలో బ్రహ్మాండమైన విడుదల

★ శ్రీ జగదీశ్ ఫిలిమ్సు వారి



# తాసిల్దార్

స్త్రీలు, పురుషులు, బాలురు, వృద్ధులు
ఎల్లరకు సితిగొల్పు అద్భుత సాంఘికచిత్రము.

వై. వి. రావు, కమలాకోట్నీస్, నారాయణరావు, భానుమతి
మొదలగు సుప్రసిద్ధ నటనటీవర్గము.

*Release Through:*

NARASU PICTURES CIRCUIT

*H. O:* MADRAS.

*Branch:* Gandhinagar, BEZWADA.


Printer, Publisher & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S. I.)